www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
13.02.2024
సంపుటి:2 సంచిక:122

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



# ముదిరిన జల జగడం

## కృష్ణా నీళ్ల పంచాయితీతో అట్టుడికిన అసెంబ్లీ

తెలంగాణ అసెంబ్లీలో జలజగడం ముదిరింది. కృష్ణాజలాలపై పాలక, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడిచింది. కేంద్రానికి ప్రాజెక్టుల అప్పగింతకు మీరంటే మీరే కారణమంటూ.. ఇరు వర్గాలు పరస్పర విమర్శలు చేసుకున్నాయి. కృష్ణా ప్రాజెక్టులు కేంద్రానికి ఇవ్వరాదంటూ.. అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. నల్గొండలో బీఆర్ఎస్ తలపెట్టిన బహిరంగసభకు భయపడే తీర్మానం పెట్టారని గులాబీ నేతలు ఎద్దేవా చేశారు. దీంతో సభలో మాటల వేడి మరింత పెరిగింది.

- పాలక, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం
- కేసీఆర్ అసమర్థత వల్లే 'కృష్ణా' వాటాలో అన్యాయం
- మాజీ సీఎం విధానాలపై విరుచుకుపడ్డ మంత్రి ఉత్తమ్
- హరీశ్‌రావు వర్సెస్‌కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- కేసీఆర్‌గిర్గా.. జరుపై సీఎం, డిప్యూటీ సీఎం ఫైర్
- అసెంబ్లీకి రానోడు.. నల్గొండకు ఎట్ల పోతడు..
- ఆ స్థానంలో పద్మారావు ఉంటే బెటర్‌అన్న సీఎం
- ప్రతిపక్ష నేత రాకపోవడంపై 'కడియం' వివరణ





**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

కృష్ణా జలాలు తెలంగాణ అసెంబ్లీలో సోమవారం సెగలు పుట్టించాయి. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించరాదంటూ అసెంబ్లీలో ప్రభుత్వం తీర్మానం ప్రవేశపెట్టడంతో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం మొదలైంది. సభలో తీర్మానం ప్రవేశపెట్టిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.. బీఆర్ఎస్ టార్గెట్‌గా విమర్శలు గుప్పించారు. అయితే, సభ్యుల వాదోపవాదాల మధ్య శాసనసభ తీర్మానానికి ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ఇరిగేషన్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. గత పాలకుల అశ్రద్ధ వల్ల నీటి వాటాలో తెలంగాణకు అన్యాయం జరిగిందని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు తెలంగాణకు, 500 టీఎంసీలు ఏపీకి దక్కేలా గతంలో కేసీఆర్ ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. తమప్రభుత్వమే కొత్తగా ఒప్పందం చేసుకున్నట్టుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

అయితే కాంగ్రెస్ ప్రభుత్వమే కృష్ణాజలాలపై పెత్తనాన్ని కేంద్రానికి అప్పగించిందని మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఇటీవల జరిగిన కేఆర్ఎంబీ మీటింగ్ మినిట్స్‌ను ప్రస్తావించిన ఆయన.. గత ప్రభుత్వంపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారనీ, తామందుకు సిద్ధంగా లేమనీ స్పష్టం చేశారు. నల్గొండలో బీఆర్ఎస్ తలపెట్టిన సభను చూసి కాంగ్రెస్ భయపడిందని .. అందుకే తీర్మానం తీసుకొచ్చిందనీ ఎద్దేవా చేశారు.

అయితే, కృష్ణాజలాలపై గతంలో ఐఏఎస్‌ఆఫీసర్ స్మిత సబర్వాల్ కేంద్రానికి రాసిన లేఖను కాంగ్రెస్ ప్రస్తావించగా.. ఇటీవల రాహుల్ బొజ్జా రాసిన లేఖలోనూ అదే విషయం ఉందని బీఆర్ఎస్ తెలిపింది. ఇప్పుడు ఈ ఇద్దరు ఐఏఎస్ అధికారులు రాసిన లేఖలు.. చర్చనీయాంశంగా మారాయి. కేఆర్ఎంబీకి కృష్ణా ప్రాజెక్టులు అప్పగించేందుకు అంగీకారం తెలుపుతూ స్మిత లేఖ రాశారని కాంగ్రెస్ అంటే.. యథాతథ స్థితిని కొనసాగించాలని మాత్రమే డిమాండ్ చేసినట్టు, ప్రస్తుతం ఉన్న రాహుల్‌బొజ్జా

..మిగతా 2 లో



# తెలంగాణలో హుక్కా పార్లర్లపై నిషేధం..

- అసెంబ్లీలో సవరణ బిల్లుకు ఆమోదం
- సిగరెట్‌కంటే హుక్కా వంద రెట్లు హానికరం
- మంత్రి శ్రీధర్‌బాబు కామెంట్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలో హుక్కా పార్లర్లపై నిషేధం విధిస్తూ రూపొందించిన బిల్లును తెలంగాణ శాసనసభ సోమవారం ఆమోదించింది. సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం 2003 సవరణ బిల్లు ఎలాంటి చర్చ లేకుండా మూజువాణి ఓటుతో ఏకగ్రీవంగా ఆమోదించింది. సభ సమావేశమైన వెంటనే, సీఎం ఎ. రేవంత్ రెడ్డి తరపున శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులను నిషేధిస్తూ 'తెలంగాణ సవరణ బిల్లు 2024' ను ఆమోదించారు. బిల్లు లక్ష్యాలను వివరిస్తూ, హుక్కా పార్లర్‌లు యువ తరానికి కలిగిస్తున్న హానిని దృష్టిలో ఉంచుకుని తక్షణమే నిషేధించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం భావించిందని అన్నారు. పార్లర్లపై నిషేధం విధిస్తూ సీఎం నిర్ణయం తీసుకోగా, కేబినెట్ ఆమోదం తెలిపింది. యువత, కళాశాలకు వెళ్లే విద్యార్థులు హుక్కాకు బానిసలుగా మారుతున్నారని, ఈ పరిస్థితిని నిర్వాహకులు వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. సిగరెట్ తాగడం కంటే హుక్కా తాగడం చాలా హానికరమని మంత్రి సభలో వ్యాఖ్యానించారు. దాదాపు 200 పఫ్‌లు కలిగిన ఒక గంట హుక్కా సిగరెట్ కంటే 100 రెట్లు ఎక్కువ హానికరం. హుక్కాలో బొగ్గును ఉపయోగించడం వల్ల ఆ పొగలో కార్బన్ మోనాక్సైడ్, హెవీ మెటల్స్ క్యాన్సర్ కారకాలు అనే రసాయనాలు ఉంటాయి. పొగ హుక్కా స్మోకర్లకే కాదు, పాసివ్ స్మోకర్లకు కూడా హానికరం. హుక్కా పార్లర్‌లు, బార్‌లు బహిరంగ ప్రదేశాల్లో ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నాయని ఆయన అన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయకుంటే ఊరుకోం

- కాంగ్రెస్ పార్టీ బీసీలను అవమానిస్తోంది
- రాముడు, రామసేతు మిథ్య అంటోంది
- కాంగ్రెస్ విధానాలను ఎండగడతాం
- హిందూత్వం కోసం పనిచేస్తున్నరని అసద్ అనడం విడ్డూరం
- ఆరు గ్యారంటీల వైఫల్యాలపైనే బస్సు యాత్రలు
- బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్ ప్రధాని నరేంద్ర మోడీ కులాన్ని పదే పదే ప్రశ్నిస్తూ.. బీసీలను అవమానిస్తోందని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌విమర్శలు చేశారు. 1994లోనే తేలి సమాజాన్ని బక్షి కమిషన్ సిఫార్సుతో ఓబీసీలో చేర్చారని, ఈ విషయం తెలియకుండా కాంగ్రెస్ నాయకులు మోడీని, బీసీలను అవమానిస్తున్నారని మండిపడ్డారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలపై వివక్ష చూపించిందని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాని మోడీ.. నెహ్రూ కుటుంబం కోసం మాత్రమే కాంగ్రెస్ పార్టీ పని చేసిన వైనాన్ని

..మిగతా 2 లో





# భారత సంస్కృతికి మోదీ ఒక అంబాసిడర్

- బీజేపీ స్టేట్ చీఫ్, కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి
- కల్చరల్, మ్యూజిక్ సౌత్ ఇండియా ఆర్‌సి ప్రారంభం
- హాజరైన మాజీ భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని, వారసత్వ ప్రాంతాలను రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి, బీజేపీ స్టేట్‌చీఫ్ జి. కిషన్ రెడ్డి తెలిపారు. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో.. హైదరాబాద్‌లో సంగీతం, నాటక అకాడమీకి సంబంధించిన దక్షిణ భారత ప్రాంతీయ కేంద్రాన్ని మాజీ ఉపరాష్ట్రపతి, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత ఎం. వెంకయ్య నాయుడుతో కలిసి కిషన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. అంతేకాకుండా.. గాన గాంధర్వుడు, తెలుగు జాతి గర్వించదగిన గాయకుడు ఘంటసాల వెంకటేశ్వర రావు శతజయంతి స్మారకంగా 'భారత కళామండపం' పేరుతో ఓ ఆడిటోరియానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పద్మభూషణ్ అవార్డు గ్రహీత పి సుశీలతో పాటు భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖలోని వివిధ అధికారులు కూడా పాల్గొన్నారు. సంగీత నాటక అకాడమీ ప్రాంతీయ కేంద్రమైన

..మిగతా 2 లో

# కాళేశ్వరం కాదు.. ఢిల్లీకి వెళ్దాం..

- కృష్ణా జలాల హక్కులను సాధిద్దాం
- మెగా కృష్ణారెడ్డికి లబ్ధి చేకూర్చేందుకే రాయలసీమ ప్రాజెక్టును అడ్డుకోలే
- ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏమాత్రం అవగాహన లేకుండా పరిశీలనకు కాంగ్రెస్ వెళ్తోందని, అలా వెళ్తే అది పిక్నిక్ కు వెళ్లొచ్చినట్లే అవుతుందని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శలు చేశారు. కాళేశ్వరం కాకుండా అందరం కలిసి ఢిల్లీకి వెళ్దామని, కృష్ణ జలాలపై హక్కులను సాధిద్దామనే అంశాన్ని ఆయన లేవనెత్తారు. అసెంబ్లీ సమావేశాల్లో ఆయన సోమవారం మాట్లాడారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రెస్ మళ్లీ చేయొద్దని ఏలేటి సూచించారు. కృష్ణా జలాల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ తెలంగాణ ప్రజలకు అన్యాయం చేశాయని, అపెక్స్ కౌన్సిల్ మీటింగులో 299 టీఎంసీలకు కేసీఆర్ ఎందుకు సంతకం చేశారని ఆయన ప్రశ్నించారు. ఏపీ సీఎం జగన్, గుత్తేదారు మెగా కృష్ణారెడ్డికి లబ్ధి చేకూర్చేందుకే రాయలసీమ ప్రాజెక్టును బీఆర్ఎస్ అడ్డు



కోలేదని మండిపడ్డారు. తన స్నేహితుడి సంతోషం కోసమే తెలంగాణను కేసీఆర్ తాకట్టుపెట్టారని విమర్శలు చేశారు. కేంద్ర జలశక్తి సంఘం పిలిస్తే కూడా ఢిల్లీలో మీటింగ్ కి

..మిగతా 2 లో

# రాష్ట్రంలో బదిలీలే.. బదిలీలు!

- 27మంది జడ్పీ సీఈవోల ట్రాన్స్‌ఫర్
- డిప్యూటీ సీఈవోలు, డీపీవోలు, డీఆర్డీవోలకు స్థానచలనం
- పలువురు ఎక్సైజ్ సూపరింటెండెంట్లకు కూడా..
- ఆర్డర్స్ జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

..మిగతా 2 లో

# తెలంగాణలో 12 మంది ఐపీఎస్‌ల బదిలీ

- రాచకొండ సీపీ సుధీర్ బాబు స్థానంలో తరుణ్‌జోషీ
- సైబరాబాద్‌ట్రాఫిక్‌జాయింట్‌సీపీగా జోయల్‌డేవిస్
- 110 మంది డీఎస్పీలు కూడా..

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో బదిలీల పర్వం కొనసాగుతోంది. తాజాగా పోలీసు శాఖలో భారీగా అధికారులు బదిలీ అయ్యారు. 12 మంది ఐపీఎస్‌లు ట్రాన్స్‌ఫర్‌కాగా.. 110 డీఎస్పీలకు స్థానచలనం కల్పిస్తూ.. సోమవారం రాత్రి డీజీపీ రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. మల్టీ జోన్-2 ఐజీగా రాచకొండ సీపీ సుధీర్‌బాబు బదిలీ కాగా.. ఆయన స్థానంలోకి తరుణ్ జోషి రానున్నారు. రామగుండం కమిషనర్‌గా శ్రీనివాసులు, సైబరాబాద్





..మిగతా 2 లో

# కుంట్లూరు చిన్న చెరువు చెర?

నగరం విస్తరిస్తున్న నేపథ్యంలో హెచ్ఎండీఏ పరిధిలోని చెరువులు, కుంటలు పూర్తిగా కనుమరుగవుతున్నాయి. అక్రమార్కులు శిఖం భూములను విచ్చలవిడిగా కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోనే యథేచ్ఛగా అక్రమ వెంచర్లు వేసి ప్లాట్లు అమ్ముకుంటున్నారు. ఇంత జరుగుతున్నా కాసులకు కక్కుర్తి పడుతున్న సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరూ పట్టించుకోని దుస్థితి. కబ్జాకోరుల దాహానికి ప్రకృతి సంపద కూడా కరిగిపోతోంది. చెరువులు జలకళను కోల్పోయి బహుళ అంతస్తుల భవనాలకు, వాటి డ్రెయినేజీ లేన్లకు నిలయంగా మారాయి.

- కబ్జాతో కుచించుకుపోయిన శిఖం భూమి
- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ లేఅవుట్లు
- అమ్మిన భూములనే మళ్లీ అమ్ముతున్న అక్రమార్కులు
- కబ్జాదారులకు అండగా హెచ్ఎండీఏ అధికారులు
- కంప్లైంట్ చేసినా పట్టించుకోని దుస్థితి ..
- నామ్‌కే వాస్తేగా ఫీల్డ్ విజిట్.. చర్యలు మాత్రం నిల్



**విశాల భారతి, రంగారెడ్డి బ్యూరో:**

కుంట్లూరు చిన్న చెరువు శిఖం భూమిపై భూ బకాసురుల కన్ను పడింది. హెచ్ఎండీఏ అధికారుల చేతివాటమే అక్రమార్కులకు వరం కావడంతో యథేచ్ఛగా చెరువును మింగేస్తున్నారు. దాదాపు 15 రోజులకు పైగా రాత్రింబవళ్లు చెరువు భూమిలో మట్టి పోస్తూ చదును చేస్తూ లే అవుట్లు చేస్తున్నారు. అర్ధరాత్రి వేళల్లో టిప్పర్లు, జేసీబీల సాయంతో ఎంచక్కా తమ పనులు సాగిస్తున్నారు. చెరువు, శిఖం భూమిని పూర్తిగా మట్టితో నింపేసి సీసీ రోడ్లు వేస్తున్నారు. ఇంత తంతు జరుగుతున్నా నాయకులే అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుంట్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్176లో 12 ఎకరాల 37 గుంటల చిన్న చెరువు శిఖం భూమి ఉంది. సర్వే నంబర్174, 175లో సురభి జగన్‌మోహన్‌రెడ్డికి చెందిన 8.5 ఎకరాల పట్టా భూమి ఉంది. ఇందులో 5. 30 ఎకరాల భూమిలో 1985లో జగన్‌మోహన్ రెడ్డి గ్రామపంచాయతీ లే అవుట్‌చేశారు. మిగిలిన 2. 15 గుంటల భూమిని ఆయనే సాగు చేసుకుంటున్నారు. గ్రామ పంచాయతీ పర్మిషన్‌తో చేసిన లే అవుట్‌లో మొత్తం 83 ప్లాట్లను అమ్మేందుకు సుబ్బారావు అనే వ్యక్తికి

..మిగతా 2 లో



# భారత సంస్కృతికి మోదీ ఒక అంబాసిడర్

**మొదటిపేజీ తరువాయి**

దక్షిణ భారత్ సాంస్కృతిక కేంద్రాన్ని తొలిసారిగా హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. దక్షిణ భారత దేశంలో పూర్తి స్థాయి ప్రాంతీయ కేంద్రం లేదని, దీనిని కేంద్రం అన్ని విధాలుగా పూర్తిచేస్తుందని పేర్కొన్నారు. సంగీతం, జానపద, గిరిజన కళలు, రంగస్థలం, తోలుబొమ్మలాటకు సంబంధించిన పరిశోధన, డాక్యుమెంటేషన్‌ను ప్రోత్సహించడానికి ఈ దక్షిణ భారత్ సాంస్కృతిక కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రాన్ని అత్యాధునిక ప్రాంతీయ కేంద్రంగా అభివృద్ధి చేస్తామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మన దేశ సంస్కృతికి, సంప్రదాయాలకు, పర్యాటకానికి ప్రధాని మోదీ అంబాసిడర్ అని చెప్పడంలో ఎటువంటి సందేహం అవసరం లేదని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కాకతీయుల కాలం నాటి రుద్రేశ్వర ఆలయానికి (రామప్ప దేవాలయం) యునెస్కో గుర్తింపు విషయంలోనూ ప్రధాని మోదీ వివిధ దేశాల అధినేతలతో మాట్లాడారన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయకుంటే ఊరుకోం

**మొదటిపేజీ తరువాయి**

వివరించారని, అందుకే ఆయనపై కాంగ్రెస్ విమర్శలకు దిగుతోందన్నారు. కాంగ్రెస్ హయాంలో జీవించి ఉన్న వారికి భారతరత్న ఇచ్చారని, కానీ అంబేద్కర్‌కు ఇచ్చేందుకు హస్తం పార్టీకి మనసు రాలేదని విమర్శలు చేశారు. అదే బీజేపీ ఐదుగురికి భారతరత్న ఇస్తే.. కాంగ్రెస్ ఓర్వలేకపోతోందని ఫైరయ్యారు. ఇకపోతే రాముడు, రామసేతు మిథ్య అని కాంగ్రెస్ విమర్శలు చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తోందన్నారు. రాముడిపై కాంగ్రెస్ అక్కసు వెళ్లగక్కుతోందని, దీనిపై తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. మోడీ ప్రభుత్వం హిందుత్వం కోసం పనిచేస్తోందని అసదుద్దీన్ ఓవైసీ విమర్శించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవాచేశారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ప్రజలు బుద్ధిచెప్పాలన్నారు. ఇదిలా ఉండా పార్టీ కార్యాలయంలో జరిగిన ఎన్నికల కమిటీ సమావేశంలో అభ్యర్థుల ఎంపిక, బస్సు యాత్రలపై చర్చించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల వైఫల్యాలపైనే బస్సు యాత్రలు చేయనున్నట్లు లక్ష్మణ్ తెలిపారు.

# తెలంగాణలో 12 మంది ఐపీఎస్‌ల బదిలీ

**మొదటిపేజీ తరువాయి**

ట్రాఫిక్ సంయుక్త సీపీగా జోయల్ డేవిస్‌కు స్థానచలనం కల్పించారు. సీఐడీ డీఐజీగా నారాయణ నాయక్, టీఎస్ఆర్టీసీ ఎస్పీగా అపూర్వరావు, ట్రాన్స్‌కో డీసీపీగా గిరిధర్. జోగులాంబ డీఐజీగా ఎల్.ఎస్ చౌహాన్, హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా సాధనా రష్మి, ఈస్ట్ జోన్ డీసీపీగా ఆర్.గిరిధర్. పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా డి.మురళీధర్ నియమితులయ్యారు. ఐదుగురు నాన్ క్యాడర్ ఎస్పీలు, 39 మంది అదనపు ఎస్పీలు, 110 మంది డీఎస్పీలకు స్థానచలనం కల్పించినట్లు హోంశాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# కాళేశ్వరం కాదు.. ఢిల్లీకి వెళ్దాం..

**మొదటిపేజీ తరువాయి**

కేసీఆర్ వెళ్ళలేదని గుర్తుచేశారు. తెలంగాణ జలాలను దోపిడీ చేస్తుంటే కేసీఆర్ ఎలాగూ అడ్డుకోలేకపోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అడ్డుకుంటుందో చెప్పాలని ఏలేటి ప్రశ్నించారు. దీనిపై కాంగ్రెస్ ఎలాంటి చర్యలు తీసుకోబోతోందని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ.. తెలంగాణ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తామని చెప్పాయని ఆయన పేర్కొన్నారు. కేఆర్ఎంబీ ఇస్తే నష్టం ఏంటి? లాభం ఏంటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. మేనేజ్ మెంట్ బోర్డులో ఉంటే తప్పేముందని ఏలేటీ ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్టుల్లో అవినీతి జరిగిందని చెబుతున్న కాంగ్రెస్.. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. సీబీఐ విచారణ చేయమని కేంద్రానికి లేఖ రాయాలన్నారు.

# రాష్ట్రంలో బదిలీలే.. బదిలీలు!

- **27మంది జడ్పీ సీఈవోల ట్రాన్స్‌ఫర్**
- **డిప్యూటీ సీఈవోలు, డీపీవోలు, డీఆర్డీవోలకు స్థానచలనం**
- **పలువురు ఎక్సైజ్ సూపరింటెండెంట్లకు కూడా..**
- **ఆర్డర్స్ జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం**

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు లోక్‌సభ ఎన్నికల ముందు వివిధ స్థాయిల్లోని అధికారుల మూకుమ్మడి బదిలీలు కొనసాగుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ అధికారులను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం భారీ సంఖ్యలో బదిలీ చేసింది. కేటాయించిన జిల్లాల్లో రిపోర్టు చేయాలని ఆదేశించింది. ఎన్నికల వేళ సొంత జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఆఫీసర్లను అక్కడి నుంచి తప్పించి ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. దీంతోపాటు ఒకే పోస్టులో మూడేండ్లుగా జిల్లాలో పనిచేస్తున్న వారికి కూడా స్థానచలనం కల్పిస్తున్నారు. రెవెన్యూ శాఖలో తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను, పీఆర్‌లో ఎంపీడీవోలకు ఇప్పటికే బదిలీ చేయగా.. సోమవారం జడ్పీ సీఈవో లు, డిప్యూటీ సీఈవోలు, డీఆర్డీవోలు, అదనపు డీఆర్డీవోలను బదిలీ చేశారు. మరికొంత మంది పోలీసు ఆఫీసర్లను కూడా మార్చే అవకాశం కనిపిస్తోంది. ఆ తర్వాత కలెక్టర్లు కూడా బదిలీ అవుతారని సమాచారం. సోమవారం 27 మంది జడ్పీ సీఈవోలను ట్రాన్స్‌ఫర్‌చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వెయిటింగ్ లో ఉన్న పలువురికి అధికారులు స్థానచలనం కల్పించారు. ఎక్సైజ్ శాఖలో పలువురు సూపరింటెండెంట్లకు స్థానచలనం కలిగించింది. ఎన్నికల సమయంలో ఈసీ సూచన మేరకు ఎక్సైజ్ సూపరింటెండెంట్లను బదిలీ చేసిన విషయం తెలిసిందే. వారందరికీ మరో సారి బదిలీలు జరిగాయి.

| ఆఫీసర్ పేరు | ప్రస్తుత స్థానం | బదిలీ స్థానం |
|---|---|---|
| 1. ఎంఏ రజాక్ | మెదక్ (డీపీఈవో) | నిర్మల్ |
| 2. సత్యనారాయణ | శంషాబాద్(డీపీఈవో) | జగిత్యాల |
| 3. అనిత | సూర్యాపేట (డీపీఈవో) | జనగాం |
| 4. లక్ష్మీనాయక్ | వరంగల్ రూరల్ (డీపీఈవో) | సూర్యాపేట |
| 5. సైదులు | మహబూబ్ నగర్ (డీపీఈవో) | యాదాద్రి |
| 6. ఉజ్వలా రెడ్డి | హైదరాబాద్–2 (టీఎస్‌బీసీఎల్) | సరూర్‌నగర్(డీపీఈవో) |
| 7. క్రిష్ణ ప్రియ | జనగాం (డీపీఈవో) | శంషాబాద్ |
| 8. ఫయాజుద్దీన్ | నాగర్ కర్నూల్ (డీపీఈవో) | మేడ్చల్ |
| 9. నవీన్ కుమార్ | యాదాద్రి (డీపీఈవో) | మల్కాజిగిరి |
| 10. విజయ్ భాస్కర్ | మేడ్చల్(డీపీఈవో) | వికారాబాద్ |
| 11. నవీన్ చంద్ర | వికారాబాద్ (డీపీఈవో) | సంగారెడ్డి |
| 12. గాయత్రి | సంగారెడ్డి (డీపీఈవో) | నాగర్ కర్నూల్ |
| 13. అరుణ్ కుమార్ | మల్కాజిగిరి (డీపీఈవో) | గద్వాల |
| 14. రవీందర్ రావు | సరూర్‌నగర్(డీపీఈవో) | వనపర్తి (టీఎస్‌బీసీఎల్) |

# ముదిరిన జల జగడం

**మొదటిపేజీ తరువాయి**

కూడా అదే కొనసాగించినట్లు బీఆర్ఎస్ వాదిస్తోంది. మరి ఈ జలసమరం ఏ మలుపు తీసుకుంటుందో చూడాలి.

**కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమైండు..**
**ప్రతిపక్ష నేతపై సీఎం రేవంత్ ఫైర్**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రతిపక్ష పార్టీని నిలదీశారు. అసెంబ్లీ సమావేశాల్లో వివిధ అంశాలను ప్రస్తావిస్తూ ఆ పార్టీని నాయకులను ఉక్కిరిబిక్కిరి చేశారు. తనదైన సెటైర్లు, పంచులతో గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు. అసెంబ్లీ సమావేశాలకు ప్రతిపక్ష నేత, మాజీ సీఎం దుమ్మా కొట్టడంపై తీవ్రంగా తప్పుపట్టారు. కేసీఆర్ నుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో కృష్ణా జలాలపై చర్చ జరుగుతుండగా.. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ చర్చలో పాల్గొనకుండా ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని రేవంత్ ఆరోపించారు. "కృష్ణా జలాలపైనే దక్షిణ తెలంగాణ ఆధారపడి ఉందన్నారు. తెలంగాణ సమాజానికి వాస్తవాలు చెప్పాలి. ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించవద్దని, తెలంగాణకు 68 శాతం కృష్ణా జలాలు ఇవ్వాలని ప్రత్యేక తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు.. ప్రధాన ప్రతిపక్ష నేత హుందాగా సభకు వచ్చి మద్దతు తెలిపి ఉండాల్సింది. తెలంగాణ హక్కుల కోసం, తెలంగాణ నీటి కోసం ఒకే మాటపై నిలబడతామని" సీఎం రేవంత్ అన్నారు.

గత ఎన్నికల్లో కరీంనగర్ ప్రజలు కేసీఆర్ ను తరిమికొట్టడంతో అక్కడి నుంచి పారిపోయి పాలమూరు జిల్లాకు వలస వెళ్లారని, మహబూబ్ నగర్ ఎంపీగా గెలిపించారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఉద్దేశించి రేవంత్ అన్నారు. మరోవైపు కృష్ణా జలాలపై చర్చ సందర్భంగా హరీశ్ రావు వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. అసెంబ్లీలో హరీశ్‌రావు పచ్చి అబద్ధాలు చెప్పారని సీఎం మండిపడ్డారు. సోమవారం ప్రతిపక్షనేత సీటులో ఎమ్మెల్యే పద్మారావు కూర్చోవడంతో సీఎం ఆసక్తికర కామెంట్ చేశారు. పద్మారావు నిజమైన తెలంగాణవాది.. తెలంగాణ కోసం పోరాడే వ్యక్తి అని, అలాంటి వ్యక్తిని ప్రతిపక్ష నేతగా నియమిస్తే తెలంగాణ సమాజానికి మేలు జరుగుతుందన్నారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించకపోవడం, రెండు తెలంగాణకు 68 టీఎంసీల నీరు రావాలి. ఈ విషయంపై క్లారిటీ ఇచ్చిన తర్వాత మిగతా విషయాలు మాట్లాడుకోవచ్చని అన్నారు. అయితే కేసీఆర్‌రాకపోవడంపై డిప్యూటీ సీఎం భట్టి ఫైర్ అవుతుండగా .. ఎమ్మెల్యే కడియం శ్రీహరి వివరణ ఇచ్చారు. కేసీఆర్‌పలు కారణాల వల్ల అసెంబ్లీకి రాలేకపోయారని, ఆయన స్థానంలో తాను హరీశ్‌రావు సమాధానం చెప్తామన్నారు.

కాగా త్వరలో పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ నీళ్ల సమస్యలపై పోరాటాలకు దిగాయి. నల్లగొండ వేదికగా బీఆర్ఎస్ పార్టీ కృష్ణా జలాలపైనే కాంగ్రెస్ ను ఇరుకునపెట్టేవిధంగా భారీ సభకు సిద్ధమవుతుండగా, మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఛలో మేడిగడ్డ అంటూ మరో సమస్యను ఎత్తుకుంది. పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రధాన పార్టీలు నువ్వానేనా అన్నట్టుగా పోటీపోటా సభలు, సమావేశాలకు దిగడం గమనార్హం.

## తెలంగాణ ఏర్పడిన తర్వాతే ఎక్కువ అన్యాయం

**– ఇరిగేషన్‌శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** గతంలో కేసీఆర్, జగన్ చర్చలు జరిపిన తరువాతనే తెలంగాణకు మరింత నష్టం జరిగిందని రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ మంత్రి కెప్టెన్‌ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కృష్ణా జలాలను 50 శాతం అదనంగా ఏపీ తరలించుకుపోతోందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల టెండరింగ్ ప్రక్రియ కోసమే.. 2020లో అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని అప్పటి సీఎం కేసీఆర్ అడ్డుకోలేదన్నారు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి. బచావత్ కమిటీ ప్రకారం 811 టీఎంసీల్లో తెలంగాణ వాటా 60 శాతం ఉండాలని.. కానీ బీఆర్ఎస్‌కేవలం 299 టీఎంసీలకే ఒప్పందం చేసుకుందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు శాశ్వతంగా విఘాతం కలిగేలా గత ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుందన్నారు. నీటి వాటాల విషయంలో తెలంగాణ హక్కుల్ని నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం కాలరాసిందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు 299 టీఎంసీలకు ఒప్పందాలు చేసుకున్న బీఆర్ఎస్.. ఇప్పుడు 50 పర్సెంట్ షేరింగ్ అని మాట్లాడ్డం విడ్డూరమన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల నీటి వాటాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు ఉత్తమ్. పాలమూరు రంగారెడ్డి స్కీమ్‌కు 27 వేల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ఎకరం కూడా అదనంగా నీరు అందించలేదన్నారు. అధికారంలో అలసత్వం వహించిన బీఆర్ఎస్.. ఇప్పుడు సభలు పెట్టి ఏం ప్రయోజనమని ఆయన విమర్శించారు.



## కోమటిరెడ్డి వర్సెస్ హరీశ్‌రావు

తెలంగాణ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నల్లగొండ ప్రజలు బీఆర్ఎస్‌ను చెప్పుతో కొట్టినట్టు తీర్పు ఇచ్చారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 2 నెలల కిందట జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ స్వల్ప ఓట్ల డిపాజిట్ దక్కించుకోగలిందని విమర్శించారు. అలాంటి పార్టీ నాయకుడు ఏ మొహంతో నల్లగొండలో సభ పెడతారని ప్రశ్నించారు. "నల్లగొండ జిల్లా ముందు మా జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలి" అని పునరుద్ఘాటించారు.

**కోమటిరెడ్డికి హరీశ్ రావు కౌంటర్..**

'ఆమేథిలో రాహుల్ గాంధీని చెప్పుతో కొట్టారని మేము కూడా అనొచ్చు' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. చెప్పుతో కొడతామని అన్న పదాన్ని అసెంబ్లీ రికార్డుల నుంచి డిలీట్ చేయాలని స్పీకర్‌ను హరీశ్ రావు కోరారు. కాగా కృష్ణానది మీద ఉన్న ప్రాజెక్టుల నిర్వహణను కేఆర్ఎంబీకి అప్పగించే ప్రసక్తే లేదంటూ ప్రభుత్వం తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. తీర్మానంపై చర్చ సందర్భంగా అధికార, విపక్షాల మధ్య వాదోపవాదాలు జరిగాయి.

# షరతులు అంగీకరిస్తేనే ప్రాజెక్టుల అప్పగింత..

- **లేకపోతే కేఆర్ఎంబీకి అప్పగించేది లేదని అసెంబ్లీ తీర్మానం**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రాష్ట్ర ప్రభుత్వం విధించిన షరతులకు అంగీకరించకపోతే ఉమ్మడి ప్రాజెక్టులను కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కి అప్పగించేది లేదని తెలంగాణ శాసనసభ తీర్మానించింది. నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అప్పటి ప్రభుత్వం కృష్ణా బేసిన్ అవసరాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని, 299 టీఎంసీలకు అంగీకరించడం తీవ్ర తప్పిదమని తీర్మానంలో ప్రభుత్వం పేర్కొంది. కేఆర్ఎంబీ పరిధిని కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసినప్పటికీ అప్పటి ప్రభుత్వం కనీసం అభ్యంతరం చెప్పలేదని ఆక్షేపించింది. తెలంగాణకు చారిత్రక అన్యాయం, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో షరతులకు అంగీకరించకపోతే ఉమ్మడి ప్రాజెక్టులను అప్పగించబోమని స్పష్టం చేసింది. తెలంగాణ, ఏపీ మధ్య కృష్ణా జలాల పంపిణీ.. పరీవాహక ప్రాంతం, కరవు ప్రాంతం, బేసిన్‌లోని జనాభా, సాగు ప్రాంతాలను పరిగణలోకి తీసుకొని జరగాలని తెలిపింది. కృష్ణా జలాల వివాదాల మొదటి ట్రైబ్యునల్ ప్రకారం బేసిన్‌లోని అవసరాలకే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొంది. 1962లో శ్రీశైలం ప్రాజెక్టును జలవిద్యుత్ కేంద్రంగా మంజూరు చేసిన ప్రణాళికా సంఘం.. నాగార్జునసాగర్‌కు 264 టీఎంసీలు విడుదల చేయాలని చెప్పినట్లు గుర్తు చేసింది.

దీంతోపాటు శ్రీశైలంలో కనీస నీటి వినియోగ మట్టం 830 అడుగులుగా ఉండాలని తెలిపింది. శ్రీశైలం జలాశయం నుంచి బేసిన్ వెలుపలకు కేవలం 34 టీఎంసీలు మాత్రమే తరలించాలని, తాగునీటి అవసరాలను కేవలం 20 శాతంగానే పరిగణలోకి తీసుకోవాలని పేర్కొంది. బచావత్ ట్రైబ్యునల్ ప్రకారం రాష్ట్రాలకు క్యారీ ఓవర్ అవకాశం ఉండాలని.. కృష్ణా జలాలు తరలించేలా బేసిన్ వెలుపల అనుమతుల్లేని ప్రాజెక్టులు, విస్తరణ, పనులు చేపట్టకుండా చూడాలని తీర్మానంలో ప్రభుత్వం తెలిపింది.



# అసెంబ్లీలో హరీశ్ రావు సింగిల్ హ్యాండ్

- **మంత్రులందరికీ సమాధానం ఇచ్చిన ఎమ్మెల్యే**
- **పొగడ్తల్లో ముంచెత్తిన కేటీఆర్**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ అసెంబ్లీలో సోమవారం జరిగిన చర్చలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీరును బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశంసించారు. నేడు తెలంగాణ అసెంబ్లీలో అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై సుదీర్ఘమైన వాదోపవాదాలు జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై కేటీఆర్ ఎక్స్ ద్వారా స్పందిస్తూ.. "ఈరోజు హరీష్ గారు నేటి అసెంబ్లీలో అద్భుత ప్రదర్శన చేస్తూ మాట్లాడారు. కృష్ణా జలాలు/కేఆర్ఎంబీకి సంబంధించి కాంగ్రెస్ నేతల తప్పుడు ప్రచారాలు & అబద్ధాలన్నింటినీ ఆయన దీటుగా ఎదుర్కొన్నారు. రేపటి ఛలో నల్గొండకు సరైన సందర్భాన్ని సెట్ చేశారు. రేపు నల్గొండలో కేసీఆర్ తన అసమానమైన శైలిలో కాంగ్రెస్ చేస్తున్న అబద్ధాలు, దుష్ప్రచారాలకు తూట్లు పొడవబోతున్నారు" అని కేటీఆర్ ఎక్స్ లో పోస్ట్ చేశారు. అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. అదే సమయంలో నేడు (ఫిబ్రవరి 12) మధ్యాహ్నం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ ప్రెజెంటేషన్ మొత్తం ఇంగ్లీష్‌లోనే ఉందని, ఆయన తెలుగులో మాట్లాడకుండా ఇంగ్లీష్ మాట్లాడారని అన్నారు. ఆయన మాట్లాడేది తమకే అర్థం కావడం లేదని.. ఇక తెలంగాణ ప్రజలకు ఏం అర్థం అవుతుందని ఆయన ప్రశ్నించారు.



# కుంట్లూరు చిన్న చెరువు చెర?

**మొదటిపేజీ తరువాయి**

జీపీఏ చేశారు. ఈ ప్లాట్లను అన్నింటిని సుబ్బారావు 1985లో సుబ్బారావు అమ్మకం పూర్తి చేశాడు. ఆ తర్వాత జగన్‌మోహన్‌రెడ్డి 2001లో సుబ్బారావుకు చేసిన జీపీఏ క్యాన్సిల్‌చేసుకున్నారు. పట్టాదారుడైన జగన్‌మోహన్‌రెడ్డి 2008లో చనిపోవడంతో ఆయన తనయుడు సాగులోనున్న భూమితో పాటు లేఅవుట్ చేసిన ప్లాట్లు కలిపి 2013లో రెవెన్యూ అధికారుల సాయంతో మరో పాస్‌బుక్‌పొందారు. అక్రమంగా పట్టా పొందిన భూమిని తక్కువ ధరకు గత ప్రభుత్వంలోని ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే సోదరుడికి విక్రయించారు. సదరు మాజీ ఎమ్మెల్యే సోదరుడు తన పలుకుబడిని ఉపయోగించి అక్రమంగా చేసిన లే అవుట్‌కు హెచ్ఎండీఏ పర్మిషన్ తీసుకున్నారు. అయితే కేవలం 174, 175 సర్వేనంబర్లలోని భూమిలోనే కాకుండా.. 176 సర్వేనంబర్‌లోని మరో 30 గుంటల భూమిని కబ్జా చేయడం గమనార్హం. ఈ 30 గుంటల భూమిలో చిన్న చెరువు విస్తరించి ఉన్నది. అయినప్పటికీ అధికార బలం ఉండడంతో అటు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించి సదరు మాజీ ఎమ్మెల్యే తమ్ముడికి అడ్డు చెప్పలేదు. సదరు ఎమ్మెల్యే తమ్ముడి నిర్వాకంతో 38 ఏండ్ల కిందనే అందులో ప్లాట్లు కొనుగోలు చేసిన సామాన్యులు దాదాపు 50 మంది వరకు లబోదిబోమంటున్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన ప్రజా ప్రతినిధులే కబ్జాలు చేసి కబలిస్తుంటే ఎట్లా అంటూ వాపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి తమకు న్యాయం చేయాలని విన్నవిస్తున్నారు.

**నామ్‌కే వాస్తే పరిశీలన .. చర్యలు నిల్..**

స్థానికుల కంప్లైంట్ మేరకు చిన్న చెరువు కబ్జా చేసి వెంచర్ వేస్తున్న పరిశీలించిన హెచ్ఎండీఏ అధికారులు చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్నారు. హెచ్ఎండీఏ ప్లానింగ్ఆఫీసర్ ప్రభాకర్‌రెడ్డి, అసిస్టెంట్‌ప్లానింగ్ ఆఫీసర్ శైలజ చిన్న చెరువు, పెద్ద చెరువును పరిశీలించారు. గ్రామస్తుల వద్ద వివరాలు సేకరించారు. ఉన్నతాధికారులకు నివేదించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కానీ వారు విజిట్‌చేసి వారం కావొస్తున్నా.. ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అక్రమార్కులు మాత్రం వెంచర్ పని ఆపకుండా యథేచ్ఛగా పనులు పూర్తి చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





# ఘనంగా శ్రీత్రివేణి స్కూల్‌వార్షికోత్సవం

**ఎల్బీనగర్, విశాల భారతి:**

విద్యార్థుల అభిరుచుల మేరకు తల్లిదండ్రులు, టీచర్లు వారిని ప్రోత్సహిస్తే.. భవిష్యత్‌లో వారు ఎంచుకున్న ఏ రంగంలోనైనా రాణించ గలుగుతారని ప్రముఖ సాఫ్ట్‌వేర్‌నిపుణుడు లింగిడి శ్రీకాంత్‌అన్నారు. ఆదివారం చంపాపేటలోని మినర్వా గార్డెన్‌లో శ్రీ త్రివేణి స్కూల్ 36వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. స్కూల్‌కరస్పాండెంట్‌కె. గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి 25 ఏండ్ల కిందట త్రివేణి స్కూల్‌లో చదువు పూర్తి చేసుకుని వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పలువురు పూర్వ విద్యార్థులు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. కరస్పాండెంట్‌వారి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన లింగిడి శ్రీకాంత్ మాట్లాడుతూ.. స్టూడెంట్లకు చిన్నతనం నుంచే వివిధ రంగాల్లో అభిరుచిని నెలకొల్పడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. అనంతరం స్కూల్‌చైర్మన్‌సురేందర్ రెడ్డితో కలిసి గతేడాది టెన్త్‌రిజల్ట్స్‌లో 10 /10 జీపీఏ సాధించిన అయిదుగురు స్టూడెంట్లు శివాని, నేహా, పూజిత, శరత్, యాకూబ్ అక్తర్ లకు రూ. 25, 000 చొప్పున నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సుమారు 700 మంది స్టూడెంట్లు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రదర్శించిన సుమారు 22 సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, అతిథులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కరస్పాండెంట్‌కె. గోవర్ధన్‌రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ శారద కృతజ్ఞతలు తెలిపారు.





# వైనాట్ 175 నినాదం వెనుక భారీ కుట్ర

- వైసీపీ ప్రభుత్వంపై పురందేశ్వరి ఆరోపణలు
- దొంగ ఓట్లతో గెలవాలనుకుంటున్నారు
- బీజేపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** రాష్ట్ర బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి వైసీపీ నాయకత్వంపై ధ్వజమెత్తారు. సీఎం జగన్, వైసీపీ చెబుతున్న వైనాట్ 175 నినాదం వెనుక భారీ కుట్ర దాగి ఉందని అన్నారు. రాబోయే ఎన్నికల్లోనూ అక్రమ ఓట్ల సాయంతో గెలవాలని భావిస్తున్నారని, అందుకే ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి అభ్యర్థులతో పాటు ఓటర్లను కూడా బదిలీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఓట్ల దందాను సీఎం జగనే నడిపిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ శ్రేణులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అక్రమాలను అడ్డుకోవాలని పురందేశ్వరి పిలుపునిచ్చారు. "ఫేక్ ఎపిక్ కార్డులు రూపొందించి, దొంగ ఫొటోలు అతికించి ఒక్క తిరుపతి ఉప ఎన్నికల్లో 35 వేల దొంగ ఓట్లను వేశారు. జగన్ ఇప్పుడు రాష్ట్రంలో వైసీపీ అభ్యర్థుల నియోజకవర్గాలు మార్చుతున్నారు. మంత్రి విడదల రజని చిలకలూరిపేట నుంచి గుంటూరు బదిలీ అయ్యారు. వారి అనుయాయులు 10 వేల మందిని గుంటూరు తీసుకువచ్చి, వారి ఓట్లు నమోదు చేసే ప్రక్రియ లోపాయికారీగా జరుగుతోంది" అని పురందేశ్వరి ఆరోపించారు.

# వైసీపీ తరపున ముగ్గురు నామినేష్లు

- రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేత
- బీఫాం అందజేసిన సీఎం జగన్
- ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల వారికీ అవకాశం



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** వైసీపీ తరపున రాజ్యసభ అభ్యర్థులుగా ముగ్గురు నామినేషన్ దాఖలు చేశారు. వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథరెడ్డి, గొల్ల బాబురావు.. అసెంబ్లీ జాయింట్ సెక్రటరీ, రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. అంతకుముందు ఈ ముగ్గురు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌ను కలిశారు. వీరికి సీఎం బీఫాం అందజేశారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా జగన్ పార్లమెంట్ మెట్లు ఎక్కించే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల వారికీ అవకాశం కలిపిస్తున్నారని తెలిపారు. తమకు ఇచ్చిన ఈ అవకాశంతో ముగ్గురం కూడా విజయం సాధిస్తామని అన్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో కూడా వైసీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మళ్ళీ జగన్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలు అందరు కోరుకుంటున్నారని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గొల్ల బాబురావు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అశీసులతో తాము నామినేషన్ వేసామన్నారు. సమ సమాజం కోసం ఎంత వరకు వెళ్లాలన్నది జగన్ కి మాత్రం సాధ్యమని తెలిపారు. బడుగు బలహీన వర్గాల వారికి పెద్ద పీట వేశారని చెప్పారు. తనలాంటి సామాన్య వ్యక్తులను రాజ్యసభకి పంపిస్తున్న ఘనత జగన్ కి మాత్రమే దక్కుతుందని పేర్కొన్నారు. అలాగే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో 175 సీట్లని కూడా కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబుకి, సీఎం జగన్ కి చాలా తేడా ఉంటుంది.. గతంలో చంద్రబాబు ఎస్సీలకు చాలా మందికి అవకాశం ఇవ్వలేదన్నారు. చంద్రబాబు సొంత వర్గం అయిన కనకమేడలని రాజ్యసభకి పంపించారని.. కానీ జగన్ మాత్రం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. మేడా రఘునాధ రెడ్డి మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం ఇచ్చిన సీఎం జగన్ కి ధన్యవాదాలు తెలిపారు. తాము కష్టపడి ప్రజల కోసం పనిచేస్తాం.. అలాగే రాబోయే ఎన్నికల్లో కూడా వైసీపీ విజయం సాధించేలా కృషి చేస్తామని ఆయన చెప్పారు.

# మరోసారి బటన్ నొక్కనున్న సీఎం జగన్

- ఈబీసీ నేస్తం పథకం డబ్బుల విడుదలకు ప్రభుత్వం సిద్ధం
- కర్నూలు జిల్లాలో ఈ నెల 24న డబ్బులు విడుదల
- ఒక్కకిక్కరికి రూ. 15 వేలు



ఆంధ్రప్రదేశ్, విశాలభారతి: వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకం డబ్బుల విడుదలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. కర్నూలు జిల్లాలో ఈ నెల 24న జరిగే కార్యక్రమంలో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జగన్ డబ్బులు జమ చేస్తారు. అగ్ర వర్ణాలకు చెందిన 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు మహిళలకు ఈ పథకం కింద రూ.15వేలు జమ చేస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ఈబీసీ వర్గానికి చెందిన మరియు 45 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలు అర్హులు. కుటుంబ ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో నెలకు రూ. 10,000.. పట్టణ ప్రాంతాల్లో నెలకు రూ.12వేలు ఆదాయం మాత్రమే ఉండాలి. కుటుంబం యొక్క మొత్తం భూములు 3 ఎకరాల చిత్తడి నేల లేదా 10 ఎకరాల పొడి భూమి లేదా 10 ఎకరాల తడి మరియు పొడి భూమి కలిసి ఉండాలి. కుటుంబ సభ్యులెవరూ ప్రభుత్వ ఉద్యోగి లేదా పెన్షనర్ కాకూడదు.కుటుంబానికి 4 వీలర్ (టాక్సీ, ఆటో, ట్రాక్టర్లు మినహాయింపు) ఉండకూడదు. కుటుంబ సభ్యులెవరూ ఆదాయపు పన్ను చెల్లించకూడదు. పట్టణ ప్రాంతాల్లో ఆస్తి లేని కుటుంబం లేదా మునిసిపాలిటీ లో 750 చదరపు అడుగుల కన్నా ఎక్కువ స్థలం ఉండకూడదు. AP SEVA ద్వారా తీసుకున్న కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు అందజేయాలి. వయసు ధ్రువీకరణ పత్రాలు ( ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ / డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ / టెన్త్ మార్క్స్ మెమో / ఓటర్ ఐడి కార్డ్) అందజేయాల్సి ఉంటుంది. ఆధార్ కార్డు, రెసిడెన్స్ సర్టిఫికేట్, దరఖాస్తుదారుడి పాస్ట్‌పోర్ట్ సైజు ఫోటో.. బ్యాంక్ అకౌంట్.. NPCI యాక్టివ్ లో ఉండాలి. కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదు.. పింఛన్ తీసుకునేవారు అనర్హులు. ఈ నిబంధనలో పారిశుధ్య కార్మికులకు మినహాయింపు ఉంది.మరోవైపు ఈ నెల 16న చిత్తూరు జిల్లా కుప్పంలో వైఎస్ఆర్ చేయూత పథకం కింద మహిళల ఖాతాల్లో డబ్బుల్ని జమ చేయనున్నారు. సీఎం జగన్ బటన్ నొక్కి డబ్బుల్ని విడుదల చేస్తారు. వైఎస్ఆర్ చేయూత పథకం కింద ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన 45 నుంచి 60 ఏళ్ల లోపు మహిళలకు ప్రభుత్వం ఏటా రూ.18,750 ఆర్థిక సాయం అందిస్తోంది. ఏపీ ప్రభుత్వం ప్రభుత్వ పథకాలకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు వైఎస్సార్ చేయూత, ఈబీసీ నేస్తం డబ్బుల్ని కూడా ఈ నెలలోనే విడుదల చేస్తోంది.

# జగనన్న ఆ రహస్యమేంటి..?

- సీఎం జగన్‌ను టార్గెట్ చేసిన గంటా
- మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్స్ కు అనుమతి లేదు
- ఆ క్యాష్ ఎక్కడికి పోతుందని ప్రశ్న



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు సెటైర్లు పేల్చారు. మద్యం షాపుల్లో డిజిటల్ చెల్లింపుల అంశాన్ని ప్రస్తావిస్తూ టార్గెట్ చేశారు. టీ స్టాల్ దగ్గర నుంచి, కిళ్ల కొట్టు వరకు అన్నిచోట్ల డిజిటల్ పేమెంట్ ప్రపంచం ఉందన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం జగన్మోహన్ రెడ్డి నడిపే మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్ కు నో ఛాన్స్ అన్నారు. అంతా క్యాష్ మయం.. ఏంటి ఈ రహస్యం..? ఈ క్యాష్ అంతా ఎక్కడికి చేరుతుంది జగనన్న..? అంటూ ప్రశ్నించారు. వీటికి లెక్కా పత్రాలు ఏమైనా ఉన్నాయా..? ఇంత విచ్చలవిడిగా నాసిరకం మద్యం అమ్మి పేదోడిని దోపిడీ చేసిన ఇలాంటి ముఖ్యమంత్రి చరిత్రలు తిరగేసినా దొరకరేమో...!. రేట్లు సంగతి దేవుడెరుగు.. బ్రాండ్లన్నీ.. భ్రాంతియేలా మార్చారు. ప్రీమియం పేరును మాయం చేశారు. నిఖార్సైన సరుకుకు ఏనాడో స్వస్తి పలికారు.. ఐదేళ్ళుగా 'J' బ్రాండులతో హానికర కిక్‌ను నింపారు. మద్య నిషేధం చేసి ఓటు అడుగుతానన్న హామీకి విరుద్ధంగా మద్యం ఆదాయం ను చూపిస్తూ 15 ఏళ్లు బ్యాంకులకు తాకట్టు పెట్టిన ఘనత మీది.. మీ నాసిరకం మద్యం వల్ల 35 లక్షల మందిని రోగాల బారిన పడ్డారు.. అందులో 30 వేల మంది ప్రాణాలు తీశారు' అంటూ ధ్వజమెత్తారు. మద్యంతో దోపిడీ చేస్తూ వారి ఆరోగ్యంతో చెలగాటం ఆడుతూ 'జగనన్న సురక్ష' అంటూ మళ్ళీ ప్రజల వద్దకు వెళ్తున్నారన్నారు. అమ్మఒడి పేరుతో ప్రభుత్వం వేస్తున్న డబ్బులకు, నాన్న బుడ్డికి లెక్కతో సరి చేస్తున్నారని విమర్శించారు. మద్యపాన నిషేధం కాస్తా.. మద్యం ఏరులై పారిస్తూ.. కల్తీ మద్యానికి ఇష్టానుసారంగా రేట్లు పెట్టి పేదోడిని దోపిడీ చేస్తున్న మీకు బుద్ధి చెప్పడానికి అదే పేదోడు సిద్దంగా ఉన్నారని అన్నారు

# జగన్ కు భయం పట్టుకుంది

- టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు
- పసుపుమయంగా నరసన్నపేట
- వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలవడంతో సీఎం జగన్ రెడ్డికు నిద్రపట్టడం లేదని ఎంపీ రామ్మోహన్ నాయుడు అన్నారు. తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన శంఖారావం సభ సోమవారం నరసన్నపేటలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దీంతో నరసన్నపేట పసుపుమయంగా మారింది. యువనేతను కలిసేందుకు పెద్దఎత్తున సభ ప్రాంగణానికి మహిళలు తరలి వచ్చారు. ఈ సభలో ఎంపీ రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ...జగన్‌కు దొంగబుద్ధి పోదని.. ప్రజలకు రూ. పది.. ఇచ్చి రూ.వంద లాగేసుకుంటున్నారని అన్నారు. రాబోయే కాలంలో టీడీపీ జనసేన విజయానికి నాంది పలుకుతూ యువనేత శంఖారావం ప్రారంభించారని తెలిపారు. యువగళం తమ ప్రాంతం వస్తుందని ఎంతో ఆశతో తామంతా ఎదురుచూశామని.. భీమిలిలో నిలిచిపోవడంతో నిరాశచెందామని అన్నారు. తమ మాట మీద నిలబడి ఈ రోజు తమ నియోజకవర్గానికి వచ్చినందుకు లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఏపీ సర్వనాశనం అవుతున్న స్థితినుంచి దేశంలోనే నెం.1గా రాష్ట్రాన్ని తయారుచేయడానికే లోకేష్ ముందుకు వచ్చారన్నారు. సైకో పాలనలో బాధితులుగా మారిన ప్రజలకు భరోసా ఇచ్చేందుకు యువనేత లోకేష్ పాదయాత్ర చేశారన్నారు. మరో రెండునెలల్లో రానున్న ఎన్నికల్లో సైకోల చర్యలను తిప్పికొట్టేందుకు టీడీపీ జనసేన కార్యకర్తలు నడుంబిగించాలని పిలుపునిచ్చారు. టీడీపీ హయాంలో శ్రీకాకుళం నియోజకవర్గానికి కోట్లరూపాయల నిధులు తెచ్చామని.. మున్సిపాలిటీగా ఉన్న పట్టణానికి కార్పొరేషన్ స్టేటస్ ఇచ్చింది కూడా చంద్రబాబు అని తెలిపారు. వైసీపీ నాయకులకు ఇసుక దోచుకోవడం తప్ప, రైతులకు నీరందించడం తెలీదని విమర్శించారు. పేరుకే శ్రీకాకుళం జిల్లాకేంద్రం, ఒక్క రోడ్డు కూడా నియోజకవర్గంలో సక్రమంగా లేదని.. ఈ రోడ్లపై తిరిగితే నరకానికి వెళ్లడం ఖాయమని హెచ్చరించారు. శ్రీకాకుళం నుంచి ఆముదాల వలస వెళ్లే రోడ్డు అధ్వాన్నంగా ఉందని.. ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నా మంత్రి, స్పీకర్ పట్టించుకోకుండా గాలి కొదిలేశారని మండిపడ్డారు. శ్రీకాకుళం వలసల జిల్లా, స్థానికంగా ఉద్యోగావకాశాలు లేక ఇక్కడ యువత బాధపడుతున్నారని.. రాబోయే టీడీపీ ప్రభుత్వంలో వలసలను నివారించడానికి ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ జోన్, సెజ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో ఇతర ప్రాంతాలవారు ఇక్కడకు ఉద్యోగాల కోసం వచ్చేలా అభివృద్ధి చేస్తామన్నారు.




# రెబల్ ఎమ్మెల్యేల వ్యవహారం రోజుకో మలుపు

- స్పీకర్‌కు వైసీపీ రెబల్ ఎమ్మెల్యేల లేఖ
- ఇవాళ విచారణకు రావడం లేదన్నారు
- రెండు వారాల సమయం ఇవ్వాలని లేఖ

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** రెబల్ ఎమ్మెల్యేల వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. ఇవాళ విచారణకు హాజరుకావాలని వైఎస్సార్‌సీపీ, టీడీపీ రెబల్ ఎమ్మెల్యేలకు లేఖలు పంపారు. వైఎస్సార్ సీపీ రెబల్ ఎమ్మెల్యేలు ఉదయం పూట విచారణకు హాజరుకావాలని.. టీడీపీ రెబల్ ఎమ్మెల్యేలు మధ్యాహ్నం విచారణకు రావాలని స్పీకర్ సూచించారు. అయితే ఈ రోజు విచారణకు రావడం లేదని స్పీకర్ తమ్మినేని సీతారాంకు వైఎస్సార్‌సీపీ రెబల్ ఎమ్మెల్యేలు లేఖ రాశారు. తమకు మరో రెండు వారాల సమయం ఇవ్వాలని స్పీకర్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. అయితే టీడీపీ రెబల్ ఎమ్మెల్యేల హాజరవుతారా లేదా అన్నది కూడా మిస్టరీగా మారింది. రాజ్యసభ ఎన్నికల సమయంలో రెబల్ ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారం తెరపైకి వచ్చింది. వైఎస్సార్‌సీపీ, టీడీపీ రెబల్ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఆ పార్టీల విప్‌లు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు.. వారిపై అనర్హత వేటు వేయాలని కోరారు. దీంతో స్పీకర్ ఎమ్మెల్యేలను విచారణకు పిలుస్తున్నారు. అయితే వారు మాత్రం తమకు కొంత సమయం కావాలని కోరుతున్నారు. అయితే టీడీపీ రెబల్ ఎమ్మెల్యేలు మాత్రం విచారణకు హాజరుకావడం లేదని చెబుతున్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు మాత్రం రెండుసార్లు హాజరయ్యారు.వైఎస్సార్‌సీపీ రెబల్ ఎమ్మెల్యేలు ఇవాళ విచారణకు వైఎస్సార్‌సీపీ రెబల్ హాజరుకోబోమని తమ లేఖలో పేర్కొన్నారు. దీంతో స్పీకర్ తమ్మినేని సీతారాం ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. అలాగే టీడీపీ రెబల్ ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ నిర్ణయం ఎలా ఉండబోతుంది అనేది ఉత్కంఠరేపుతోంది. రాజ్యసభ ఎన్నికల మసయంలో ఈ వ్యవహారం హీట్ పెంచింది.

# వైఎస్ఆర్ నిజమైన బిడ్డ సీఎం జగన్

- షర్మిల వ్యాఖ్యలను ఖండించిన రోజా
- షర్మిల చంద్రబాబు ప్రయోజనాల కోసం పనిచేస్తుంది
- వైఎస్ఆర్ ఆస్తులు కోసమే షర్మిల ఉన్నారు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** నగరి పర్యటనలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తనపై చేసిన ఆరోపణలపై మంత్రి రోజా రియాక్టయ్యారు. షర్మిల వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన రోజా.. రాజన్న నిజమైన బిడ్డ వైఎస్ జగన్ మాత్రమే అని వ్యాఖ్యానించారు. వైఎస్ఆర్ ఆశయాల కోసం జగన్ పనిచేస్తుంటే.. షర్మిల మాత్రం చంద్రబాబు ప్రయోజనాల కోసం పని చేస్తున్నారని మండిపడ్డారు. ఇద్దరి మధ్య తేడాలను గుర్తించాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ ఆశయాల కోసం ఎన్ని కష్టాలు ఎదురైనా తలొగ్గక పనిచేసేది జగనన్న అయితే.. వైఎస్ఆర్ ఆస్తుల కోసం పనిచేసేది షర్మిల అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు." నేను వైఎస్ఆర్ బిడ్డ అని చెప్పుకోవటం తప్ప.. వైఎస్ఆర్‌కు పేరు తెచ్చే విధంగా ఏమైనా మంచిపని చేశారా.. మొన్నటి వరకూ తెలంగాణలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అని పార్టీ పెట్టి.. నేను ఇక్కడే పుట్టా, ఇక్కడే పెరిగా, ఇక్కడే పెళ్లి చేసుకున్నా.. చనిపోయేవరకూ తెలంగాణ ప్రజలకు సేవచేస్తా అన్నారు. ఇప్పుడేమో ఆ పార్టీని గాలికొదిలేసి వైఎస్ఆర్ కుటుంబాన్ని, రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసిన పార్టీ.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత ఆయన పేరు ఎఫ్ఐఆర్‌లో పెట్టిన కాంగ్రెస్ పార్టీ. ఏపీకి ప్రత్యేక హోదా లేకుండా చేసిన కాంగ్రెస్ పార్టీతో చేరి జగనన్న మీద విషం చిమ్ముతున్నారు. వైఎస్ఆర్ నిజమైన బిడ్డ జగనన్న మాత్రమే" అని రోజా అన్నారు.తన తండ్రిపేరు పేద ప్రజల గుండెల్లో కలకాలం ఉండేలా మంచి పనులు చేస్తూ, ఎన్ని కష్టాలు ఎదురైనా, జైల్లో పెట్టినా కూడా వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న వ్యక్తి జగనన్న. కానీ షర్మిల మాత్రం కాంగ్రెస్‌లో చేరి వైఎస్ఆర్ ఆత్మను క్షోభ పెడుతోంది. చంద్రబాబు వదిలిన బాణం షర్మిల. ఓట్లను చీల్చి చంద్రబాబుకు ప్రయోజనం చేకూర్చాలనేదే ఆమె ప్రయత్నం . వైఎస్ఆర్ ఆశయాల కోసం పనిచేసేది జగనన్న అయితే వైఎస్ఆర్ ఆస్తుల కోసం పనిచేసేది షర్మిల. రాజన్న నిజమైన బిడ్డ సీఎం జగన్ మాత్రమే " అంటూ మంత్రి రోజా వ్యాఖ్యానించారు.



# జగన్ జైలుకి పోవడానికి సిద్ధమా..?

- వైసీపీపై నారా లోకేష్ విమర్శలు
- శ్రీకాకుళంలో శంఖారావం సభ
- అధికారంలోకి వస్తే అందరి సంగతీ తెలుస్తా

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** శంఖారావం యాత్ర చేపట్టిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్.. వైసీపీ ప్రభుత్వంపైనా, సీఎం జగన్ పైనా తనదైన శైలిలో విమర్శలు గుప్పిస్తున్నారు. సిద్ధం.. సిద్ధం అంటున్న జగన్ దేనికి సిద్ధం జైలుకు పోవటానికా అంటూ జగన్‌ను ఎద్దేవా చేసిన లోకేష్ యాత్రలో మళ్లీ రెడ్ బుక్ ప్రస్తావన తెస్తున్నారు. చట్టాలను ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడిన అధికారుల పేర్లు ఇందులో రాస్తున్నామన్న నారా లోకేష్ తాము అధికారంలోకి వస్తే అందరి సంగతీ తేలుస్తామంటూ హెచ్చరిస్తున్నారు. మరోవైపు శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో సోమవారం శంఖారావం బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభ వేదికగా సీఎం జగన్ మీద.. లోకేష్ మరోసారి విరుచుకుపడ్డారు.వైనాట్ 175 అనే నినాదంతో ఎన్నికలకు వెళ్తున్న వైసీపీ అధిష్ఠానం.. అందులో భాగంగా పలుచోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలను కాదని కొత్త ఇంఛార్జులను నియమిస్తోంది. దీనిపైనే విపక్షాలు వైసీపీ మీద విమర్శలు సంధిస్తున్నాయి. ఈ క్రమంలో లోకేష్ కూడా దీనిపై సెటైర్లు వేశారు. సీఎం జగన్ ప్రపంచంలో ఎక్కడా లేని పథకం తీసుకొచ్చారన్న లోకేష్.. ఆ పథకం పేరే ఎమ్మెల్యేల ట్రాన్స్‌ఫర్ అంటూ ఎద్దేవా చేశారు. ఒక నియోజకవర్గంలో పనిచేయని వారు మరో నియోజకవర్గంలో పని చేస్తారా అంటూ ప్రశ్నించారు. ఎమ్మెల్యేల బదిలీ తీసుకొచ్చినప్పుడే జగన్ ఓటమిని అంగీకరించారని అన్నారు. దిల్లీలో వైసీపీ ఎంపీలు కూడా ఆయనకు బైబై చెప్తున్నారని విమర్శించారు.ఏపీ నుంచి వైసీపీకి 31 మంది ఎంపీలు ఉంటే.. ఆ ఎంపీలను కూడా కేసుల మాఫీ కోసం కేంద్రానికి తాకట్టు పెట్టారంటూ లోకేష్ మండిపడ్డారు. ఎంపీలకు కూడా వైఎస్ జగన్ మీద నమ్మకం పోయిందనీ.. అందుకే ఇటీవల జగన్ ఢిల్లీకి వెళ్తే ఆయన వెంట కేవలం ఆరుగురు మాత్రమే ఉన్నారని అన్నారు. వచ్చేది టీడీపీ, జనసేన ప్రభుత్వమేనన్న లోకేష్.. అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఒకవేళ ఉద్యోగ కల్పనలో ఆలస్యమైతే నెలకు మూడు వేల చొప్పున నిరుద్యోగ భృతి కల్పిస్తామని లోకేష్ అన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకున్నామన్న లోకేష్.. అవసరమైతే అధికారంలోకి వస్తే ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు.

# డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల


- మొత్తం 6,100 ఉపాధ్యాయ పోస్టులు
- నోటిఫికేషన్ విడుదల చేసిన మంత్రి బొత్స
- 21 వరకు ఆన్ లైన్ లో ఫీజు చెల్లింపు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ పోస్టుల భర్తీకి చకచకా ఏర్పాట్లు చేస్తోంది. మొత్తం 6,100 ఉపాధ్యాయ కొలువుల భర్తీకి ఏపీ డీఎస్సీ 2024 నోటిఫికేషన్ మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం (ఫిబ్రవరి 12) విడుదల చేశారు. మొత్తం పోస్టుల్లో ఎస్జీటీ పోస్టులు 2,280, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 2,299, టీజీటీ పోస్టులు 1264, పీజీటీ పోస్టులు 215, ప్రిన్సిపల్ పోస్టులు 42 వరకు ఉన్నాయి. ఈ క్రమంలో మంత్రి బొత్స, పాఠశాల విద్యా శాఖ కమీషనర్ సురేష్ కుమార్, విద్యా శాఖ ఉన్నతాధికారులు డీఎస్సీ వెబ్‌సైట్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ..వెబ్‌సైట్‌లో జిల్లాల వారీగా, మేనేజ్ మెంట్ల వారీగా ఖాళీల వివరాలు అందుబాటులో ఉంచారు. నేటి నుంచి 21 వరకు ఆన్ లైన్ లో ఫీజు చెల్లింపుకి అవకాశం కల్పించాం. ఆన్‌లైన్ దరఖాస్తులకు ఫిబ్రవరి 22 వరకు అవకాశం కల్పించారు.మార్చ్ 5 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మార్చ్ 15 నుంచి 30 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తాం. రోజుకు రెండు సెషన్స్‌గా పరీక్షలు ఉంటాయి. ముఖ్యమైన పండగలు, ఏపీపీఎస్సీ పరీక్షలు ఉన్న రోజుల్లో పరీక్షలు ఉండవు. విద్యా శాఖ కమీషనరేట్‌లో ఒక హెల్ప్ డెస్క్ ప్రారంభించాం. ఏప్రిల్ 7 న డీఎస్సీ ఫలితాలు విడుదల చేస్తాం' అని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 122 కేంద్రాలలో డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. హెల్ప్ డెస్క్ నంబర్ 95005619127, 9705655349 కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎవరికైన సందేహాలు ఉంటే ఈ ఫోన్ నెంబర్లకు కాల్ చేసి సందేహాలు నివృతి చేసుకోవచ్చన్నారు. ఈ రోజు లాంచ్ చేసిన డీఎస్సీ వెబ్‌సైట్ లో అన్ని వివరాలు ఉంటాయన్నారు.

# ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

- ప్రధాని మోదీకి టీడీపీ ఎంపీ కనకమేడల లేఖ
- ఎన్టీఆర్ దేశం గర్వించదగ్గ వ్యక్తి
- 300 వందల సినిమాల్లో నటించారు.



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** నటసార్వభౌమ, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు భారత రత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీకి టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ లేఖ రాశారు. సాధారణ వ్యవసాయ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఎన్టీఆర్ దేశం గర్వించదగ్గ వ్యక్తిగా ఎదిగారని పేర్కొన్నారు. మద్రాసు ప్రెసిడెన్సీలో ప్రభుత్వ ఉద్యోగిగా ఎన్టీఆర్ పని చేశారని లేఖలో తెలిపారు. 300 వందల సినిమాల్లో నటించి.. తెలుగు చిత్ర పరిశ్రమలో తిరుగులేని రారాజుగా గుర్తింపు పొందారని, దక్షిణ భారత దేశ చలన చిత్ర పరిశ్రమలో ప్రశంసలు పొందారని తన లేఖలో పేర్కొన్నారు టీడీపీ ఎంపీ కనకమెడల. పేదలు, రైతులు, మహిళలు, చేతివృత్తుల, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రూ.కి కిలో బియ్యం వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో, నేషనల్ ఫ్రంట్ ఏర్పాటులో ఎన్టీఆర్ చాలా ముఖ్యమైన పాత్ర పోషించారని ఎంపీ కనకమేడల తన లేఖలో పేర్కొన్నారు. ప్రజల కసోం ఎంతో చేసిన ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# పెండ్లిల్లున్నాయి.. సెలవులివ్వండి సార్

- 14, 15 తేదీల్లో అసెంబ్లీ బంద్ పెట్టుండ్రి
- ఎమ్మెల్యే మల్లారెడ్డి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఓ చిన్న రిక్వెస్ట్ చేశారు. కృష్ణా ప్రాజెక్టుల పై చర్చ సందర్భంగా మల్లారెడ్డి ఈ రిక్వెస్ట్ చేశారు. అదేంటంటే.. నాదేం లేదు.. ఒక్కటే నిమిషం.. ఒక్కటే సెకండ్. ఒక రిక్వెస్ట్ చేస్తున్నా.. 14, 15 తేదీల్లో వసంత పంచమి ఉంది కాబట్టి.. 26 వేల పెళ్లిళ్లు ఉన్నాయి. కాబట్టి సభ్యులందరి కోరిక మేరకు ఆ రెండు దినాలు సభ పెట్టొద్దని మా రిక్వెస్ట్ అని మల్లారెడ్డి తన ప్రసంగాన్ని ముగించేశారు. దీంతో సభాపతితో పాటు సభ్యులు నవ్వారు.



# డిప్యూటీ సీఎంల నియామకం చట్టవిరుద్ధం కాదు

**సుప్రీంకోర్టు స్పష్టం**

**విశాలభారతి, హైదరాబాద్:** ఉప ముఖ్యమంత్రుల నియామకం చట్టవిరుద్ధం కాదని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. అత్యున్నత ధర్మాసనం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పార్డీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ మేరకు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ పదవులపై రాజ్యాంగంలో ఎలాంటి ప్రస్తావనా లేకపోయినప్పటికీ డిప్యూటీ సీఎంల నియామకం చట్ట విరుద్ధం కాదని స్పష్టం చేసింది. డిప్యూటీ సీఎంల నియామకాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీకి చెందిన ఓ రాజకీయ పార్టీ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని కోర్టు ఈ సందర్భంగా కొట్టివేసింది. మంత్రి వర్గంలోని సీనియర్ లీడర్లకు ప్రాధాన్యం ఇవ్వడానికి లేదా సంకీర్ణంలోని పార్టీలకు సముచిత స్థానం కల్పించడానికి కొన్ని రాష్ట్రాల్లో ఉప ముఖ్యమంత్రులను నియమిస్తున్నారని ధర్మాసనం తెలిపింది. పేరుకు డిప్యూటీ సీఎం అని పిలిచినప్పటికీ ఆయన కూడా మంత్రి వర్గంలో ఒక మంత్రేనని వివరించింది. డిప్యూటీ సీఎంల నియామకం రాజ్యాంగంలోని ఏ నిబంధననూ ఉల్లంఘించడం లేదని సుప్రీంకోర్టు తెలిపింది. ప్రస్తుతం దేశంలోని 14 రాష్ట్రాల్లో డిప్యూటీ సీఎంలు ఉండటం గమనార్హం.



# తప్పుడు ప్రచారం చేయొద్దు

**కిడ్నాపులకు ట్రాన్స్ జెండర్లు పాల్పడరు**

**ఆర్మూర్, విశాల భారతి:** కిడ్నాప్ లకు తాము ఎప్పుడు వ్యతిరేకమని ట్రాన్స్ జెండర్లు సోమవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో అన్నారు. జిల్లాలో జరుగుతున్న కిడ్నాప్ లకు తమకు ఎటువంటి సంబంధం లేదని ట్రాన్స్ జెండర్లు రక్ష ,జరిన ,శ్యామల, అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్మూర్, రుద్రూర్ లలో సోషల్ మీడియాలో తమపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు కనిపిస్తే వారు బాగుండాలని ఆశీర్వదిస్తాం తప్ప ఎటువంటి హాని చేయమని అన్నారు. అదేవిధంగా అందరూ మేలు కోరుకుంటాం ఈ సమావేశంలో ట్రాన్స్ జెండర్లు హారతి, గంగ, ప్రియా ,ప్రజ్ఞ, అలకనంద, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల మృతి బాధాకరం

- తల్లిదండ్రులను పరామర్శించిన ఝాన్సీరెడ్డి
- అండగా ఉంటానని హామీ

**పాలకుర్తి, విశాల భారతి:** తొర్రూరు మండలం అమ్మపురం గ్రామంలో ఆదివారం పెద్ద చెరువులో ఈతకు వెళ్లి గంధం యాకూబ్, కిన్నెర జంపన్న, అనే ఇద్దరు స్టూడెంట్లు మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి చిన్నారుల మృతదేహాలను సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. జరిగిన ఘటనపై ఆరాతీసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు పిల్లల కదలికలపై దృష్టిసారించాలని సూచించారు, పిల్లల మృతదేహాలను చూసి ఝాన్సీరెడ్డి చలించిపోయారు. ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరం అన్నారు. వారి వెంట నిరంజన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, అమ్మాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## దుర్గామాత ఆశీస్సులు కర్కాల గ్రామంపై ఉండాలి

**ప్రతిష్ఠాపనోత్సవ కార్యక్రమంలో ఝాన్సీ రాజేందర్‌రెడ్డి**



తొర్రూరు మండలంలోని కర్కాల గ్రామంలో దుర్గామాత నూతన విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరాజేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పట్టువస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుర్గమ్మ ఆశీస్సులు కర్కాల గ్రామంపై ఎల్లవేళలా ఉండాలని గ్రామ అభివృద్ధి కి అన్నివిధాలుగా సహకరిస్తానని చెప్పారు. గ్రామంలో అందరూ కలిసికట్టుగా పని చేసి గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని , ఎవరికి ఏ కష్టం వచ్చినా కాపాడుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, పెదగా సోమయ్య, టౌన్ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, గ్రామ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పార్టీ మండల గ్రామ ముఖ్యనాయకులు, అనుబంధ సంఘ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు

# ఆంధ్రాకు నీళ్లు పోయేది కేసీఆర్ కు తెల్వదా?

- నడవరాకున్నా నల్లగొండ సభకు పోతాడా?
- పార్లమెంటు ఎన్నికల తర్వాత బీఆర్‌ఎస్ అడ్రస్ ఉండదు
- అల్లుడు తూర్పుకు.. కొడుకు పడమరకు
- కేసీఆర్ ఫామ్ హౌస్ కు పరిమితం కావాల్సిందే
- బీజేపీ సీనియర్ నేత రఘునందన్ రావు



**విశాలభారతి, హైదరాబాద్:** పార్లమెంట్ ఎన్నికల తర్వాత అల్లుడు తూర్పుకు, కొడుకు పడమరకు పోతారని.. ఇక బీఆర్ఎస్ ఫాంహౌస్‌కు పరిమితం అయిందని బీజేపీ సీనియర్ నేత రఘునందన్ రావు అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో బీజేపీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి గజ్వేల్, దుబ్బాక, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు ఈటల రాజేందర్, రఘునందన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ... మాజీ సీఎం కేసీఆర్ కాలుకు సర్జరీ జరిగిందని.. ఆయనకు నడవడం రాకున్నా.. నీళ్ల కోసం నల్గొండకు పోతాడట ఇది చాలా విడ్డురంగా ఉందన్నారు. పదేళ్ల నుంచి ఆంధ్రకు నీళ్లు పోయేది కేసీఆర్‌కు గుర్తులేదా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండు ఒక్కటేనని, నాణానికి ఒక వైపు బొమ్మ, మరోవైపు బొరుసు ఉంటాయన్నారు. నీళ్ల మంత్రిగా గత ప్రభుత్వంలో ఉందని మాజీ మంత్రి హరీశ్ రావు కాదా...? అని ప్రశ్నించారు. 2015వ సంవత్సరంలో సీఎంగా ఉన్న కేసీఆర్, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుతో కలిసి కేంద్ర జలవనరుల శాఖ మంత్రి ఉమా భారతీ వద్ద సంతకం చేయలేదా...? అని నిలదీశారు. “299 టీఎంసీలు తెలంగాణకు, 511 టీఎంసీలు ఆంధ్రప్రదేశ్‌కని నువ్వు నీ మామ సంతకం చేసిన కాగితం నేను పంపిస్తా హరీష్.. గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా వద్దకు రా” అని సవాల్ విసిరారు. 2015లో సంతకం పెడితే తొమ్మిదేళ్లకు హరీశ్ రావు నిద్ర లేచారని ఎద్దేవా చేశారు. ‘నేను కొట్టినట్లు చేస్తా నువ్వు ఏడ్చినట్ల చేయి అన్నట్లుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ముచ్చట్లు” ఉన్నాయన్నారు. హరీష్ రావు అసెంబ్లీలో బాగా కొట్లాడారని.. అందుకే కాంగ్రెస్ జైల్‌కు పంపిందనే సింపతీని హరీష్ క్రియేట్ చేసుకుంటున్నారని అన్నారు. 2019లో ‘కారు సార్ ఢిల్లీలో సర్కార్’ అని అన్నారని.. దాన్ని ప్రజలు తిరస్కరించిన ఆయనకు బుద్ధిరాలేదని రఘునందన్ రావు మండిపడ్డారు.

**కాంగ్రెస్ హామీలు అమలు చేయడం లేదు**



మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 6 గ్యారెంటీలను ఇచ్చి అమలు చేయడం లేదని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు మళ్లీ ఇప్పుడేమో.. 17 ఎంపీ స్థానాలు ఇస్తే హామీలు నెరవేరుస్తామని అంటున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్‌లో తనకు ఎక్కువ ఓట్లు వచ్చాయని చెప్పారు. కొమురవెల్లి ఆలయ ప్రాంతంలో రైల్వే స్టేషన్ నిర్మాణానికి మధ్య ప్రదేశ్ సీఎం వస్తారని ఈటల రాజేందర్ చెప్పారు.

**- ఈటల రాజేందర్**



# జీవనోపాధిపై అనాగరిక దాడులు

**కాప్రా, విశాల భారతి:** దేశం కోసం శ్రమిస్తున్న కార్మిక, రైతుల జీవితాలు, జీవనోపాధిపై నిరంతరాయంగా అనాగరిక దాడులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తుందని ఏఐటీయూసీ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ఎస్. బోస్ ఆరోపించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా నిర్వహించే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ మేరకు నాచారం చౌరస్తా వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ఎస్. బోస్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పరిపాలనా అధికారాలను పూర్తిగా దుర్వినియోగం చేస్తూ, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజల హక్కులను కాలరాస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కళ్ళు తెరిపించేందుకు కార్మికులు, రైతులు కలసి ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ నిర్వహిస్తున్నామని, సామాన్య ప్రజలు, విద్యార్థి, నిరుద్యోగులు, మహిళలు, కార్మికులు, రైతులు పెద్దఎత్తున పాల్గొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామిక/ గ్రామీణ బంద్ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా పూర్వ అధ్యక్షుడు ఎస్. శంకర్ రావు, బుచ్చి రెడ్డి, నేతలు, ఐ ఎన్ టీ యూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, టీఎన్ టీ యూసీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు, నేతలు గణేష్, కృష్ణ రెడ్డి, చంద్ర శేఖర్, సౌందర్ రాజు, అబ్దుల్లా, సత్యం తదితరులు పాల్గొన్నారు.




# భవిష్య ఇంధనంగా హైడ్రోజన్ !

**అమెరికా నిపుణుడు శర్మ ద్రోణంరాజు**

**పటాన్‌చెరు, విశాల భారతి:** కర్బన ఉద్గారాలు లేని ఇంధనంగా హైడ్రోజన్, ప్రత్యేకించి 'గోల్డ్' హైడ్రోజన్ వినియోగించడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయని, పర్యావరణ పరిరక్షణలో ఇది కీలక భూమిక పోషించనుందని హ్యూస్టన్ (టెక్సాస్, అమెరికా)లోని గ్లోబల్ ఎర్త్ అబ్జర్వేషన్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ శర్మ ద్రోణంరాజు జోస్యం చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'భవిస్య ఇంధనంగా హైడ్రోజన్' అనే అంశంపై సోనువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ.. స్థిరమైన ఇంధన వనరుగా హైడ్రోజన్ వినియోగించవచ్చన్నారు. 2050కి ముందు హైడ్రోజన్ హైడ్రోకార్బన్లను 50 శాతం వరకు భర్తీచేయగల సామర్థ్యాన్ని ఇది కలిగి ఉందని చెప్పారు. ఉపరితల హైడ్రోజన్ వ్యవస్థ సంక్లిష్టతలను వివరిస్తూ, భూగర్భ హైడ్రోజన్ మూలాలు, ముంపు ముప్పులను పూర్తిగా అర్థం చేసుకోవడానికి మరింత పరిశోధన, పెట్టుబడి అవసరమని ఆయన నొక్కిచెప్పారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ సి.శ్రీనివాస్, ప్రొఫెసర్ సి.ఈశ్వర్, ప్రొఫెసర్ ఎస్.ఫణికుమార్ లతో కలిసి స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రాముశాస్త్రి అతిథిని సత్కరించారు. వివిధ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.



# మంచిర్యాల ప్లంబర్ అసోసియేషన్ ద్వారా ఆర్థిక సహాయం

**మంచిర్యాల, విశాల భారతి:** మంచిర్యాల ప్లంబర్ అసోసియేషన్ సభ్యుడు చిందం మధుకర్ వర్కర్ చహరి శైలేష్ కూతురు బిల్డింగ్ పై నుండి పడి గాయల పాలు అయ్యాయి. ఈ విషయాన్ని జిల్లా అధ్యక్షులు పొట్టల మల్లేష్ కి తెలియజేయడంతో అసోసియేషన్ సభ్యులు వారి కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయన్ని జిల్లా కేంద్రంలో గల ప్లంబర్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పొట్టల మల్లేష్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ ,కోశాధికారి తోకల అంజయ్య, ఉపకార్యదర్శి అట్ల అంజనేయులు, ముఖ్య సలహాదారుడు అక్షయ్ కుమార్, ప్రచార కార్యదర్శి చారి, షేర్ల కనక రాజు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్ గా వెంకారెడ్డి



**శేరిలింగంపల్లి, విశాల భారతి:** శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్ గా కె.వెంకారెడ్డి నియమితులయ్యారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్ ఆర్డీఓగా విధులు నిర్వహిస్తున్న కె.వెంకారెడ్డిని శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్ గా నియమిస్తూ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరి నవీన్ మిట్టల్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. గతంలో శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్ గా విధులు నిర్వహించిన శ్రీనివాస్ రావు సస్పెషన్ కు గురైన విషయం విదితమే. కాగా రాజేంద్రనగర్ డివిజన్ ఆరిడీఓ మల్లయ్య ఇక్కడ ఇన్చార్జ్ డిప్యూటీ కలెక్టర్ గా వ్యవహరించారు. ఐతే మల్లయ్య తాజాగా గోధావరి ఖనికి బదిలీ అవ్వగా ఆయన స్థానంలో కే.వెంకట ఉపేందర్ రెడ్డి నియమితులయ్యారు.

# మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యం



**బోడుప్పల్, విశాల భారతి :** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యం అయ్యాడు. చెంగిచెర్లలోని శ్రీ లక్ష్మీనరసింహ హిల్స్ కు చెందిన విజయ్ చక్రవర్తి (39) డిసెంబర్ 27వ తేదీన మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో బొల్లి గూడెంలోని తన కూరగాయల దుకాణం నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆయన భార్య ప్రశాంతి భర్త విజయ్ చక్రవర్తికి ఫోన్ చేయగా స్విచ్ఛాప్ వస్తోంది.గతంలో కూడా ఆమె భర్త ఇదే మాదిరిగా ఇంట్లోంచి బయటకు వెళ్లి కొన్ని రోజుల తర్వాత తిరిగి వచ్చేవాడు. కానీ ఈసారి మాత్రం తిరిగి రాకపోవడంతో తన భర్త గురించి ఎంత వెతికినా సమాచారం దొరకలేదు. స్నేహితులు, బంధువులు తెలిసిన వారి వద్ద ఆరా తీసినా అతని ఆచూకీ లభించలేదు. దీంతో ప్రశాంతి మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఆచూకీ లభించిన వారు ఈ ఫోన్ నెంబర్ల 8712662702, 9441206383 కు ఫోన్ చేయగలరు.




# బిఆర్ఎస్ ను విడిచి కాంగ్రెస్ లో చేరిక

**ఆర్మూర్, విశాల భారతి:** బిఆర్ఎస్ సీనియర్ నేత సుమీర్ అహ్మద్ బి ఆర్ ఎస్ పార్టీని విడిచి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుడు మొహమ్మద్ అలీ షబ్బీర్, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ లోని షబ్బీర్ అలీ నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మొహమ్మద్ అలీ షబ్బీర్ మహేష్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ తమ పాత మిత్రుడు అనివార్య కారణాల వలన గతంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినప్పటికీ ఆయనకు గాని ముస్లిం మైనార్టీలకు గాని గుర్తింపు దక్కలేదని కాంగ్రెస్ పార్టీతోనే మైనార్టీలకు గుర్తింపు ఉంటుందని నమ్మకంతో మళ్లీ ఘర్ వాపసి అయి తమ సొంత పార్టీ అయిన కాంగ్రెస్ లోచేరడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, అడ్వొకేట్ నజీబ్ అలీ, పాపా ఖాన్, ఖాజా ఫక్రోద్దీన్, ఉబెడ్ బిన్ హందన్ తదితరులు ఉన్నారు.



# ఎంపీని కలిసిన నాయకులు

**ఆర్మూర్, విశాల భారతి:** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ను ప్రముఖ న్యాయవాది ఎం రాజేందర్ రెడ్డి, సిహెచ్ కొండూరు ఎంపీటీసీ దాత్రిక రాజు సోమవారం నిజామాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్ ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు.



## టీ స్టాల్ ను ప్రారంభించిన మాజీ మంత్రి

**సూర్యాపేట, విశాలభారతి:** నియోజకవర్గంలో సోమవారం నల్లాల బావి వద్ద జ్యగరి అడ్డ టీ స్టాల్ ను ప్రారంభించి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా అభివృద్ధిలో ముందుంటుందని అందులో భాగంగానే ఇక్కడ బెల్లంతో తయారు చేసే టి ని చేయడం అంటే చాలా అద్భుతమని బెల్లం టి అనేది ఆరోగ్యానికి చాలా మంచిదని అన్నారు.మనం చక్కెరతో చేసిన టీ ని చూసినం గాని బెల్లంతో చేసిన టీ ని చాలా అరుదుగా చూస్తామని అన్నారు. కస్టమర్లకు నాణ్యమైన బెల్లం టీ ని అందించి వారి మన్ననలను పొందాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, కౌన్సిలర్స్, ప్రొఫెసర్ పోలే బోయిన పరశురాం, పోలె బోయిన రమేష్, షేక్ ఫయాజ్, సయ్యద్ పాల్గొన్నారు.

## దళారులపై చర్యలు తీసుకోవాలి

**మహా జన సమితి ఆదివాసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి**



**భద్రాచలం, విశాలభారతి:** ఏజెన్సీ ప్రాంతంలో భద్రాచలం పట్టణం దుమ్ముగూడెం చర్ల వెంకటాపురం వాజేడు ఆయా మండలాల్లో చిన్న సన్నకారు ఆదివాసీ గిరిజన రైతులు. పత్తి పంటను వేసి పండించిన పంటను మధ్య దళారులు గద్దొచ్చే కోడి పిల్ల అన్న చందంగా పత్తిని తక్కువ ధరలు కొనుక్కొని పోవడం చాలా దారుణమని మహాజన సమితి ఆదివాసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె ఓ ప్రకటనలో మాట్లాడుతూ పంట వేసే సమయంలో ఆదివాసి రైతులు పురుగుమందుల షాపుల వద్ద అప్పులు చేసి పంటలు వేస్తున్నారని ఇదే అదునుగా భావించిన పురుగుమందుల షాప్ ల యజమానులు అప్పులు ఇచ్చి అధిక వడ్డీని ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. వ్యవసాయానికి పెట్టుబడి పెట్టినట్టే పెట్టి అతి తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నారని అధిక వడ్డీలు వేసి అప్పుజమేసుకొని ఇంకా అప్పు తేలేటట్టు లెక్కలు చూపిస్తున్నారని ఆమె ఆవేదన చెందారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించుతున్నారని ఆమె ఆరోపించారు .



## ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలి

- కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చిరందాస్ ధనుంజయ్

**రామన్నపేట, విశాలభారతి:** ప్రభుత్వం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ లకు విధిస్తున్న ప్రొఫెషనల్ టాక్స్‌ని పూర్తిగా రద్దు చేయాలని కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చీరందాస్ ధనుంజయ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ చౌటుప్పల్ మండలం సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న నియమ, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన సూచించారు. డ్రగ్గిస్టుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు రామేశ్వరం, జిల్లా కోశాధికారి కే భాస్కర్, జిల్లా సంయుక్త కార్యదర్శి జి శంకరయ్య, చౌటుప్పల్ మండల అధ్యక్షులు ప్రతాపరెడ్డి, సిహెచ్ గోపి, నరసింహ తదితరులు ఉన్నారు.



## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

**ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్**

**బయ్యారం, విశాలభారతి:** త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల్లో ఉన్న భయం పోగొట్టేందుకు, వారిలో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీయడానికి ఈ టాలెంట్ టెస్ట్ ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.. చాలామంది విద్యార్థులు పరీక్షలు అనగానే భయం మొదలవుతుంది, ఆ భయంతో ఫెయిల్ అవుతానో పాస్ అవుతానో అని మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, అలాంటి ఒత్తిడిని తగ్గించడానికి ఈ టాలెంట్ టెస్ట్ 100 శాతం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సింహాద్రి మండల నాయకులు అశోక్ ,చంటి ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## దరఖాస్తుల అనుసంధాన ప్రక్రియను పరిశీలించిన కార్పొరేటర్

**నాచారం, విశాల భారతి:** గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకంలో భాగంగా, మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అనుసంధాన ప్రక్రియను పరిశీలించారు. ప్రజాపాలనలో గృహజ్యోతి పథకం కోసం నమోదు చేసున్న వారు, ఈ నెల 15వ తేదీ వరకు వార్డ్ కార్యాలయంలో కావాల్సిన పత్రాలను సమర్పించి, పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డివిజన్ ప్రజలను కోరారు.



ఈ కార్యక్రమంలో వార్డ్ పరిపాలన అధికారి రాజు గౌడ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఫౌండేషన్ మీద చర్యలు తీసుకోవాలి

- ఎమ్మార్వో వినోద్ కుమార్ కి వినతిపత్రం అందజేత
- సి వై ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ బాబు



**తొర్రూర్, విశాలభారతి:** రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రదేశాలలో వందేమాతరం ఫౌండేషన్ పేరు మీద పదవ తరగతి లోపు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కోచింగ్ పేరుతోటి అశాస్త్రీయమైన భావజాలాన్ని విద్యార్థుల మెదడులో చొప్పించడాన్ని నిరసిస్తూ మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ విడుదల చేసినటువంటి జీవోకు విరుద్ధంగా నడుస్తున్న వందేమాతరం ఫౌండేషన్ మీద చర్యలు తీసుకోవాలని చాత్ర యువ సంఘర్ష సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సురేష్ బాబు తొర్రూరు మండల తహసిల్దారు వినొద్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్రీ కోచింగ్ సెంటర్ ను నిర్వహిస్తున్నామని చెప్పి ఎక్కడెక్కడో నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను తొర్రూరు పట్టణ కేంద్రంలోకి తీసుకువచ్చి కోచింగ్ల పేరుతో వాళ్ల దగ్గర ఫీజులు వసూలు చేసుకుంటూన్నారని విద్యార్థులు మా దృష్టికి తెచ్చారని, విద్యార్థినీ విద్యార్థుల మెదడులో అశాస్త్రియమైన భావాలు చొప్పించి వారికి విద్యను దూరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని సురేష్ బాబు ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు నితిన్, అఖిల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ఏ.పి.అర్ కి జన్మదిన శుభాకాంక్షలు

**మేడిపల్లి, విశాల భారతి:** ఎ.పి.అర్ ఎన్ర్పా అధినేత అల్లం ప్రవీణ్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులు కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.పాండు, పి.శ్రీనివాస్, కె.వామన్ రెడ్డి, పి.రాజారాం తదితరులు పాల్గొన్నారు.





## ఓయూలో మెగా రక్తదాన శిబిరం..

**సికింద్రాబాద్, విశాల భారతి:** టి పి సి సి రాష్ట్ర అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ మెంబర్ & స్ట్రాటజీ కమిటీ మెంబర్ డాక్టర్ లోకేష్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఉస్మానియా విద్యార్థులు, నిరుద్యోగులు, యువకుల ఆధ్వర్యంలో తలసేమియాతో, రక్తహీనతతో బాధపడే వారికోసం భారీ రక్తదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి డాక్టర్స్, టీం వారితో రక్త సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.పలువురు విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లోకేష్ యాదవ్ జన్మదినోత్సవ కార్యక్రమాన్ని విద్యార్థి నాయకులు, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వికాస్, శ్రీనివాస్ యాదవ్, రామచంద్ర యాదవ్, లెనిన్, శ్రావణ్, వినోద్, మనోహర్, శంకర్ యాదవ్, అనిల్ గౌడ్, పాల్గొన్నారు.



## ఆస్తి పన్ను పై వడ్డీని మాఫీ చేయండి

**బిజెపి ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు**

**శేరిలింగంపల్లి, విశాల భారతి:** కరోనా కారణంగా గత నాలుగు సంవత్సరాలుగా మధ్యతరగతి ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని, దీన్ని దృష్టిలో పెట్టుకొని జిహెచ్ఎంసి పరిధిలోని అన్ని సర్కిల్లో ఆస్తి పన్నుపై వడ్డీనీ పూర్తిగా మాఫీ చేయాలని బిజెపి ఓబీసీ మొర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ కోరారు. ఈ మేరకు జిహెచ్ఎంసి బిజెపి ఫ్లోర్ లీడర్ శంకర్ యాదవ్ ని సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన ద్వారా అధికారుల దృష్టికి తీసుకుపోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శంకర్ యాదవ్ మాట్లాడుతూ ఈ విషయమై తప్పకుండా కౌన్సిల్లో చర్చించి అధికారుల పై ఒత్తిడి తీసుకువచ్చి పై సమస్యకు పరిష్కారాన్ని చూపిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజల ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేస్తాం

**కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి, విశాల భారతి:** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న వాటి పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. హైదరనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో సోమవారం పర్యటించారు. ఈ మేరకు హైదరనగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ కాలనీలో స్థానికంగా నెలకొన్న సమస్యలు స్థానిక కాలనీ వాసులు జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. స్థానికంగా అనుకోని 80 అడుగుల లోతు సెల్లార్ తీయడంవలన రోడ్, డ్రైనేజ్ వ్యవస్థ క్రుంగిపోవడం వల్ల కాలనీ వాసుల బ్రతుకు దినదిన గండంగా మారిందని, ప్రక్కన వున్న నివాస సముదాయాలు కూడా క్రుంగుతాయేమోనన్న భయాందోళనలతో కాలని వాసులు జీవిస్తున్నామని జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకొని కన్‌స్ట్రక్షన్ కంపనీ చేపడుతున్న నిర్మాణాలు, కనీస సంరక్షక భాద్యతలు తీసుకొని స్థానిక ప్రజలకు ఎదురయ్యే ఇబంధులు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,కూన సత్యం గౌడ్,కొడాలి రవి,కావూరి ప్రసాద్,శ్రీకాంత్,సాద మహేష్,రాజిరెడ్డి,మురళి,మోహన్ రెడ్డి,పరుచూరి వెంకటేశ్వర రావు,కొఠారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంధును జయప్రదం చేయాలని సీఐటీయూ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం తుర్కయంజాల్ చౌరస్తాలో సమ్మె వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు డి. కిషన్ మాట్లాడుతూ ఈనెల 16న దేశ వ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని కార్మిక, ఉద్యోగ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపు నిచ్చాయని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్నా రైతాంగ, కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. భారత్ వెలిగిపోతుంది, అచ్చేదిన్ ఆయేగా విశ్వ గురు, ఆత్మనిర్భార్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చినప్పటికీ ప్రజలకు ఏమి ఒరగలేదని అన్నారు. నిరుద్యోగం ధరల పెరుగుదల, పేదరికం, ఆకలి మొదలైన కీలక అంశాల నుండి ప్రజలదృష్టిని మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ శక్తులు ఇప్పుడు రామాలయ ప్రారంభోత్సవం, అక్షింతల పంపిణీ కార్యక్రమాలను ముందుకు తీసుకొచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ తుర్కయంజాల్ మున్సిపల్ నాయకులు మండల సత్యనారాయణ, ఎం జె ప్రకాష్ కారత్, కుంచం వెంకటకృష్ణ, చేతాల జ్యోతిబస్, ఆటో యూనియన్ నాయకులు హరీష్, హనుమంత్ రెడ్డి, గుండా బాలరాజ్, భవన నిర్మాణ రంగ కార్మిక నాయకులు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.



## సెమిస్టర్స్ వాయిదా వెయ్యాలి

**వీసి కార్యాలయం ముందు విద్యార్థుల ధర్నా**

**సికింద్రాబాద్, విశాల భారతి:** ఓయూ పీజీ 3వ సెమీస్టర్ ఎగ్జామ్స్ వెంటనే వాయిదా వేయాలని సోమవారం జరుగుతున్న ఇంటర్నల్ ఎగ్జామ్స్ బైకట్ చేసిన విద్యార్థులు.. ఓయూ వీసీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఓయూ, సైఫాబాద్, నిజాం ,సికింద్రాబాద్ పీజీ కళాశాల విద్యార్థులు భారీగా తరలివచ్చారు. ఓయూ స్టూడెంట్ డీన్ కి వినతిపత్రం అందజేశారు. యూజీసీ నిబందలను అనుసరించి కనీసం 16 వారాలు తరగతులు నిర్వహించాలి, కానీ నవంబర్ 1న, ప్రారంభం అయినేటికీ పని దినాలు 70 మాత్రమే, 16 నేలలో పూర్తి చేయాల్సింది 70 రోజులలో చెప్పి చేతులు దులుపుకున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తరగతులు ప్రారంభించిన 20 రోజుల తర్వాత హాస్టల్ ఇవ్వడం చాలా దారుణం అని వారు చేసిన తప్పిదాల వలన మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఒక విద్యార్థి వీసీని అడిగితే బ్యాక్ లాగ్ రాసుకో అని మాట్లాడడం చాలా దారుణం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.





## కార్యకర్తల అభీష్టం మేరకే రాజకీయ ప్రయాణం

- త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా
- యువనేత నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరు, విశాల భారతి:** అసెంబ్లీ ఎన్నికల్లో తనను నమ్మి వెంట నడిచినోళ్ళు ఎటంటే అటూ.. ఎట్లంటే అట్లా అని యువనేత, ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. కార్యకర్తల అదృష్టం మేరకే తన రాజకీయ ప్రయాణం ఉంటుందని ఆయన అన్నారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని నీలం మధు వెల్లడించారు. సోమవారం చిట్కుల్ లోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. భవిష్యత్ రాజకీయ పరిణామాలు, నిర్ణయాలపై కార్యకర్తల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నమ్మి తన వెంట నడుస్తున్న కార్యకర్తల అభీష్టం మేరకే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని నిర్ణయం తీసుకుంటానని పేర్కొన్నారు. అనంతరం సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ నీలం మధు ఏ నిర్ణయం తీసుకున్న స్వాగతిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ ను ఢీకొని యువకుడు మృతి

**నాచారం, విశాల భారతి :** నాచారం పీఎస్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంపై వెళ్తూ డివైడర్ను ఢీ కొట్టిన యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మల్లాపూర్లో మొబైల్ షాప్లో పనిచేస్తున్న సోఫియన్గా పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్




# బాదితునికి సీఎం సహాయనిధి నుంచి రూ .1.25 లక్షల అందజేత

**శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్**

**కూకట్ పల్లి, విశాల భారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పార్ట్ లోని పాపిరెడ్డి నగర్ నివాసి గుజ్జాల శ్రీనివాస్ రెడ్డి S/O రాంరెడ్డి, ప్రమాద వశత్తు తన కుడి కాలు తొలగించాల్సి వచ్చింది. తనకు అబోణి ఏమినేషన్ శస్త్ర చికిత్స ద్వారా కృత్రిమ కాలును అమర్చాలని నిమ్స్ దవాఖాన వైద్యులు తెలుపగ తను కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ను సంప్రదించారు. ముఖ్యమంత్రి సహాయానిది కి దరకాస్తూ చేయించగా రూ.1,25,000 మంజూరు అయినవి అట్టి చెక్కును శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ చేతులమీదుగా సోమవారం గొట్టిముక్కల వెంకటేశ్వర రావు సమక్షంలో అందచేయడం జరిగింది. డివిజన్ నాయకులు శివ, వనం ఆంజనేయులు, ఎల్లారెడ్డి, సులోచన, అశోక్ చారి, శాంసుందర్ రావు పాల్గొన్నారు.



# గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కూకట్ పల్లి ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి**

**కూకట్ పల్లి, విశాల భారతి:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్యారంటీలో భాగంగా సోమవారం ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి బాలానగర్ డివిజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న గృహ జ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల నుండి విద్యుత్ అధికారులతో కలిసి కరెంట్ బిల్, సంబంధిత పత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల నరేందర్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్, చెన్నయ్య, రాజు, సత్యం, నాగేష్, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.



# డ్డేపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం ఫంక్షన్ హాల్ నిర్మాణం

**ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన అరికెపూడి గాంధీ**

**కూకట్ పల్లి, విశాల భారతి :** వివేకానంద నగర్ కాలనీలోని వివేకానంద నగర్ రిక్రియేషన్ సెంటర్ ఆవరణలో కీర్తిశేషులు వడ్డేపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం సంగీత్ నగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఫంక్షన్ హాల్ ను తనసొంత నిధులతో నిర్మించారు. సోమవారం శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ఫంక్షన్ హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ తన తండ్రి, కీర్తిశేషులు వడ్డేపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం ఫంక్షన్ హాల్ నిర్మించడం సంతోషంగా ఉందని అన్నారు. కాలనీ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు, సెక్రటరీ నాదెళ్ల వెంకటేశ్వర రావు, శివ ప్రసాద్, కమిటీ సభ్యులు, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత దుర్గారాణి

**కూకట్ పల్లి, విశాల భారతి:** సామాజిక రంగంలో విశేష సేవలు అందిస్తోన్న తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అడకులపల్లి దుర్గారాణికి ప్రతిష్టాత్మకమైన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అవార్డు వరించింది. మంగళవారం నగరంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ జడ్జి జస్టిస్ ఈవీ వేణుగోపాల్ చేతుల మీదుగా దుర్గారాణి అవార్డు స్వీకరించారు. అనంతరం దుర్గారాణి మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు అవార్డును అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని స్పష్టం చేశారు. అవార్డును ప్రధానం చేసిన జడ్జి వేణుగోపాల్, విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వ్యవస్థాపకులు డాక్టర్ సత్యవోలు రాంబాబు, విశ్రాంత ఐఏఎస్ బి.లక్ష్మీకాంతం, నేరెళ్ళ మాల్యాద్రి, పి.మదన్మోహన్, డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు ప్రభృతులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు గ్రహీత దుర్గారాణిని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, శ్రేయోభిలాషులు కలసి అభినందనలు తెలిపారు.



# ముగిసిన ఉజ్వల్ రెడ్డి క్రికెట్ టోర్నీ

**జహీరాబాద్, విశాల భారతి:** గత నెల 26వ తేదీ నుండి జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో వివిధ గ్రామ, మండల స్థాయిలో దాదాపుగా 150 టీంలకు పైగా ఈ క్రికెట్ టోర్నీలో పాల్గొనడం జరిగింది. అదేవిధంగా బాగా రెడ్డి స్టేడియం మైదానంలో వారం రోజుల పాటు డే&నైట్ మ్యాచులు కొనసాగడం జరిగింది. డాక్టర్ ఉజ్వల్ రెడ్డి టెన్నిస్ బాల్ టోర్నమెంట్ లో విన్నరు క్యాష్ ప్రైజ్ 2,00, 000, రన్నర్ క్యాష్ ప్రైజ్ 1,00,000, అదేవిధంగా మ్యాన్ ఆఫ్ ద సిరీస్ 11,000 రూపాయలు ఈ టోర్నీలో పెట్టడం జరిగింది. క్రికెట్ టోర్నీ లో ఫైనల్ కు రాయిపల్లి (డి), జహీరాబాద్ స్టార్ సిసిలు తలపడడం జరిగింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రాయిపల్లి డి 10 ఓవర్లలో 80 పరుగులు చేసారు. జహీరాబాద్ స్టార్స్ 10 ఓవర్లో కేవలం 65 పరుగులే చేయడం జరిగింది. 15 పరుగుల తేడాతో రాయిపల్లి డి విజయం సాధించింది. ఈ టోర్నీ కి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, మాజీమంత్రి డా. ఏ.చంద్రశేఖర్, యంపిపి గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరకుపల్లి నారాయణ రెడ్డి లు హాజరై విన్నర్ , రన్నర్ లకు బహుమతులు అందజేశారు. అనంతరం ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ, యువకుల్లో క్రీడా స్ఫూర్తి నింపేందుకే క్రికెట్ పోటీలను నిర్వహించడం జరిగిందని ఉజ్వల్ రెడ్డి అన్నారు.

# ప్రేమ్ కుమార్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు

**తెల్ల హరికృష్ణ**



**కూకట్ పల్లి, విశాల భారతి:** కూకట్ పల్లి జన సేన పార్టీ ఇంఛార్జి ముమ్మ రెడ్డి ప్రేమ కుమార్ ని కూకట్ పల్లి శాతవాహన రాంకీ విల్లాస్ లోని వారి నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ బీసీ వికాస సమితి, మేడ్చల్ అధ్యక్షులు, బీసీ సమాజ్ జర్నలిస్టు ఫోరం సభ్యులు తెల్ల హరికృష్ణ వారిని కలిసి శాలువాతో సత్కరించి, వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి చిత్ర పటాన్ని బహుకరించి పుట్టిన రోజు శుభకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులో మీరు రాజకీయంగా మరింత ఉన్నత మైన స్థాయిలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమ్ కుమార్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు.



# బిజెపి నూతన మండల అధ్యక్షులకు శుభాకాంక్షలు

**సంగప్ప**

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గంలో బిజెపి 8 మండలాలు, ఖేడ్ టౌన్ అధ్యక్షులుగా నియమితులైన వారికి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు చెప్పారు. కాంగ్టీ మండల అధ్యక్షులుగా సంతోష్ రెడ్డి, సిర్గాపూర్ మండల అధ్యక్షులుగా గోపాల్ రెడ్డి, కల్హేర్ మండల అధ్యక్షుడుగా అనిల్ రెడ్డి, ఖేడ్ రూరల్ మండల అధ్యక్షుడుగా దశరథ్, మున్సిపాలిటీ అధ్యక్షుడుగా రాజశేఖర్ గౌడ్, మనూర్ మండల అధ్యక్షుడిగా ఈశ్వరప్ప, నాగిల్ గిద్ద మండల అధ్యక్షుడిగా రాజశేఖర్ బిరాధర్, నిజాంపేట్ మండల అధ్యక్షుడిగా పొట్టి కృష్ణ ను బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఇటీవల నియమించారు. సంగప్ప ఇవాళ నారాయణఖేడ్లో నూతన మండల అధ్యక్షులతో సమావేశమై ఖేడ్లో పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ మండలాధ్యక్షుల నేతృత్వంలో లోక్ సభ ఎన్నికల్లో షెడ్ నుంచి భారీ మెజార్టీ అందిస్తామని సంగప్ప చెప్పారు. నిజాంపేట మాజీ మండల అధ్యక్షుడు కాశీనాథ్, పార్టీ సీనియర్ నాయకులు పట్నం మాణిక్, శంకర్ పాతిల్, శ్రవణ్, సాయి, సతీష్, ఏక్ నాథ్, సంతోష్ రాథోడ్ పాల్గొన్నారు.



# ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

**ధర్పల్లి, విశాల భారతి:** మండలంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ మార్కండేయ స్వామి పల్లకి సేవతో ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి పద్మశాలి సంఘంలో యజ్ఞ హోమాలు,పూజలు కార్యక్రమాల అనంతరం అన్నదాన సత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు పాము నారాయణ, క్యాదరి నారాయణ, అంకం ఆనంద్ కుమార్, దువ్వ భుమేష్ , చిలక రాజేశ్వర్, తాళ్ల శ్రీధర్ , మహేందర్, బిల్ల పురుషోత్తం,బిల్ల నవీన్, వాసు, జక్కుల గంగాధర్,చిలుక శంకర్, మహేష్ ,దాసరి గంగాధర్, తల్లా రాము, అనిల్, వినోద్, ప్రశాంత్ , మహేందర్,లోకం విష్ణు ,చాట్ల స్వామి, చాట్ల రవి, ఏల్దుర్తి రవి, గుండుక శంకర్, ప్రణీత్, గోపి, తిరుపతి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రభుత్వ విప్ ని కలిసిన పృథ్వీరాజ్



**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం ఎన్ఎస్యుఐ ఉపాధ్యక్షుడు ఎనుగంటి పృథ్వీరాజ్ హైదరాబాద్ లో మాజీ విప్ ఈరవత్రి అనిల్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఎన్ఎస్యుఐ విభాగంనీ బలోపేతం చేయాలని అనిల్ అన్నారు. అలాగే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకరావాలని పృథ్వీరాజ్ కి సూచించారు.



# భాషలో యాస, ప్రాస వెంకయ్య సొంతం

**పద్మవిభూషన్ వెంకయ్యను కలిసిన బండి రమేష్**

**హైదరాబాద్, విశాల భారతి:** తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ సౌమ్యుడు, అచ్చతెలుగుతనం ఉట్టిపడేలా ప్రభావం చూపిన నాయకుడు ముప్పవరకు వెంకయ్య నాయుడు.. పంచ కట్టుతో అందరిని ఆకట్టుకున్నా ఆయనకు కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషన్ ప్రకటించడంతో సంబరాలు నిర్వహించారు. పద్మవిభూషన్ వెంకయ్య నాయుడికి గచ్చిబౌలి లోని అన్వేయ కన్వెషన్ లో సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ పాల్గొన్ని వెంకయ్య నాయుడికి పూల గుచ్చాలిచ్చి అందించి, శాలువతో అభినందనలు తెలిపారు.మాటల్లో యాస,ప్రాస తో తెలుగు వాడు గర్వపడేలా రాజకీయాల్లో రాణించారని కొనియాడారు..

# చిన్నపిల్లలను అపహరించే ముఠాలు లేవు

**వదంతులు నమ్మొద్దు ఎస్సై వెంకటేశ్వర్లు**



**భీమదేవరపల్లి విశాలభారతి:** చిన్నపిల్లలను అపహరించే ముఠాలు సంచరిస్తున్నాయని సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదని, ప్రజలు వదంతులు నమొద్దని మండలంలోని వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటన ద్వారా ప్రజలకు సూచించారు. ఎస్సై మాట్లాడుతూ చిన్నపిల్లలను అపహరించే ముఠాలు ఎక్కడా లేవన్నారు.మండల ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మవద్దని పేర్కొన్నారు. ప్రజల కోసం వంగర, ముల్కనూర్ పోలీస్ యంత్రాంగం పటిష్టమైన నిఘాతో ఉందని తెలిపారు.అయిన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే 100 డయల్ ఫోన్ చేసి సమాచారం అందించాలని ఎస్సై వెల్లడించారు.



# కేసిఆర్ దిష్టి బొమ్మ దహనం

**బాల్కొండ, విశాల భారతి:** తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో కేసిఆర్ దిష్టి బొమ్మను వేల్పూర్ మండల కేంద్రంలో దగ్ధం చేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నల్గొండలో కృష్ణ జలాల మీద పెట్టిన బహిరంగ సభను నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. పదేండ్లు పాలమూరు ప్రాజెక్టులపై వివక్ష చూపి ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు దీనిపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. 2015లో కేసిఆర్ పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు.. కానీ ఇప్పటివరకు కూడా 40శాతం పనులు ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 60రోజుల లోపు కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల ప్రాజెక్టుకు జి ఓ నంబర్ 14 ద్వారా 2945 కోట్లు నిధులు విడుదల చేసి సుమారు 3 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే కార్యక్రమం మొదలు పెట్టారు ఇది కాంగ్రెస్ నిబద్ధత అని చెప్పారు. మండల అధ్యక్షుడు నర్సారెడ్డి, అనిల్ గౌడ్, దామోదర్ గౌడ్, స్వరూప,నరేంద్ర భగవాన్ దాస్, రమణ, రాము,గంగాధర్,లింగేష్,జాను,ఇంద్ర గౌడ్, జెమ్స్, శ్రీను, మల్లయ్య,సచిన్, రాజేందర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


# రూ.25వేల ఆర్థిక సహాయం అందజేసిన సునీల్ కుమార్



**బాల్కొండ, విశాల భారతి:** మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఆరేపల్లి నవీన్ ఇటీవలే బైక్ యాక్సిడెంట్ కు గురయ్యాడు. నిజామాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో అతను చికిత్స పొందుతున్నాడు. అతనిది పేద కుటుంబం కావడంతో కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ హాస్పిటల్ కి వెళ్లి ఆయనను పరామర్శించి ధైర్యం కల్పించారు. అతనిని హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కు తరలించాలని ఆరోగ్యశ్రీలో చికిత్స అందేలా చేస్తానని,చికిత్స కోసం ప్రభుత్వం నుండి సహాయం ఇప్పిస్తానని తెలిపారు. అనంతరం చికిత్స కోసం రూ.25వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# సింగరేణి కార్మికులు సమ్మెను విజయవంతం చేయాలి

**సిఐటియు**



మంచిర్యాల, విశాల భారతి: మందమర్రి ఏరియా కెకె పై గని పైన నిర్వహించిన ద్వార సమావేశంలో సిఐటియు డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజ్ గోపాల్ మాట్లాడుతూ ఫిబ్రవరి 16న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం దేశంలోని అన్ని పరిశ్రమలను ప్రైవేటీకరిస్తూ ప్రజా వ్యతిరేక రైతు న వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే వేలాది ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరించిందని కేవలం కొంతమంది అంబానీ అదాని జిందాల్ లాంటి బడా పారిశ్రామికవేత్తలకు కొమ్ముకాస్తూ దేశాన్ని లూటీ చేస్తుందని 16న జరిగే సమ్మెతో మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఏరియా అధ్యక్షులు సాంబార్ వెంకటస్వామి మాట్లాడుతూ దేశానికి ముప్పు పొంచి ఉందని బిజెపి సర్కార్ రామాలయ నిర్మాణం పేరుతో అయోధ్యను ముందు చూపి ప్రజల్ని తప్పుదారి పట్టించి పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి పొంది మరోసారి అధికారాన్ని హస్త గతం చేసుకోవడం కోసం ఉవ్విల్లూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్, ప్రవీణ్, చైతన్య రెడ్డి, సుధాకర్, సంజీవ్, ఫిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# చెలరేగిపోతున్న మద్యం సిండికేట్

**స్పందించనీ ఎక్సైజ్ అధికారులు**



**భద్రాచలం, విశాలభారతి:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ గోడకి ఆనుకొని మద్యం బెల్ట్ షాప్ అమ్మకాలు జోరుగా సాగుతోంది . వివరాల్లోకి వెళితే సాయిబాబా టెంపుల్ పక్కనే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా బీసీ బాయ్స్ హాస్టల్ దాని పక్కనే ఎస్సీ బాయ్స్ హాస్టల్ ఈరెండు హాస్టల్స్ పక్కన ఎస్సీ గర్ల్స్ హాస్టల్ దాని పక్కనే బీసీ గర్ల్స్ హాస్టల్ వాటి ఎదురుగా డిగ్రీ పీజీ కాలేజ్ దానికి పక్కనే గిరిజన గర్ల్స్ సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ దాని వెనకే గిరిజన ఆశ్రమ హాస్టల్ దాని వెనకాల బిసి సెల్ఫ్ మేనేజ్మెంట్ గర్ల్స్ హాస్టల్ ఉన్నాయి దానికి మరో పక్కన గిరిజన బాయ్స్ సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ ఉంది. ఈ మొత్తం కూడలి చదువుకునే విద్యార్థిని విద్యార్థులతో రద్దీగా ఉండే ప్రాంతంలో అభం శుభం తెలియని విద్యార్థిని విద్యార్థులకు బెల్ట్ షాపుల నిర్వహణ తో అసౌకర్యంగా ఉంటుంది తాగిన మత్తులో అల్లరి మూక అమ్మాయిలను టార్గెట్ చేసి ర్యాగింగ్ చేయటం పరిపాటిగా మారింది. గ్యాంగులు అక్కడే బెల్ట్ షాప్ లో మద్యం తాగి అల్లరి చేస్తుండగా అడిగే వారు లేకపోవడం చాలా దారుణమైన అంశం మద్యంసిండికేట్ వ్యాపారస్తులు ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కి చట్టాలను తమ చేతిలోకి తీసుకొని అడ్డు అదుపు లేకుండా వాళ్ల ఇష్టానుసారంగా జూనియర్ కాలేజీ నలుమూలల బెల్ట్ షాపులను నడిపిస్తున్నారు దాని వలన అక్కడ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. తాగిన మత్తులో బైక్ రేసింగ్ లు బెట్టింగ్లు వంటి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఆ ప్రాంతం మారింది. మద్యం బెల్ట్ షాపులు పరదాలు కట్టుకొని మరి మద్యం విక్రయిస్తూ ఉన్నారు మద్యం లైసెన్స్ దారులకు ప్రభుత్వం కొన్ని షరతుల మేరకు లైసెన్స్ మంజూరు చేయడం జరిగింది. బడి పక్కన గుడి పక్కన మద్యం షాపులు పెట్టరాదని చట్టం చెబుతున్న కొంతమంది అండదండలతో భద్రాచలం పట్టణంలో ఎదురులేని మద్యం దందాను కొనసాగిస్తామన్నారు విద్యార్థిని విద్యార్థుల పట్ల తాగి కొంతమంది అసభ్యకరంగా మాట్లాడుతుంటే హల్చల్ చేస్తుంటే ఎక్సైజ్ అధికారులు మాత్రం ఏమి పట్టినట్లు వ్యవహరించడం చోద్యం చూస్తున్నట్టు ప్రేక్షక పాత్ర పోషించడం పట్ల ఆ డిపార్ట్మెంట్ కి లంచం తీసుకొని ఉంటారని అనుమానం వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయంపై సంబంధిత ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నీ వివరణ అడగగా గోడకి ఆనుకొని మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని చాలా సార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశానని అయినా స్పందించలేదని అని తెలిపారు. విశాల భారతి విలేకర్బెల్ట్ షాపుల వీడియోని తీసానని చెప్పగా ఆ వీడియోని నాకు పంపండి అది నేను జిల్లా కలెక్టర్ కి పంపి అక్కడ బెల్ట్ షాపులు లేకుండా నియంత్రించేందుకు ఫిర్యాదు చేస్తానని హామీ ఇచ్చారు.



## గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయండి

**నూతనకల్, విశాలభారతి:** జాతీయ కార్మిక సంఘాల రైతు సంఘాల నాయకత్వంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై, మతతత్వ ఫాసిస్టు విధానాలను నిరసిస్తూ ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత బంద్ ను జయప్రదం చేయాలంటూ చిలపకుంట్ల గ్రామంలో, నూతనకల్ మండల కేంద్రంలో బైక్ ర్యాలీలను సిపిఐ (ఎం_ఎల్) న్యూడెమోక్రసీ, అఖిలభారత రైతుకూలీ సంఘం(ఏ ఐ కె ఎం ఎస్)ఆధ్వర్యంలో నిర్వహించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్* పాల్గొని మాట్లాడుతూ పదేళ్ల మోడీ పాలనలో వ్యవసాయ రంగం, కార్మిక రంగం తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. ఈ కాలంలో లక్ష మందికి పైగా రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రత్నా అవార్డులు ఐదుగురు ప్రకటించారని దీనిలో వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కమిషన్ కు కూడా భారతరత్నను ప్రకటించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయకుండా, ఆయన ఆలోచనలను ఆచరించ కుండా భారతరత్న ను ఇవ్వడం మోసమేనని, ప్రజల్ని మభ్యపెట్టడమేనని అన్నారు. అయోధ్యలో శ్రీరాముడు పేరుతో రాజకీయం చేస్తూ రాముడు తిరిగిన కీ కారణ్యాల్ని ఆదానికి ఇచ్చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు పెద్దింటి రంగారెడ్డి, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పోలెబోయిన కిరణ్ కుమార్, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, పిడిఎస్ యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్,మున్న అశోక్,ముప్పని సుదర్శన్ రెడ్డి,దగ్గుల మల్లయ్య,ముండ్ల మల్లయ్య,బాణాల వెంకట్ రెడ్డి,చీమల సోమయ్య,బిక్కి రవి, తదితరులు పాల్గొన్నారు



## ఉచిత వైద్య శిబిరం

**పాలకవీడు, విశాలభారతి:** మ్యాక్స్ కేర్ హాస్పిటల్ వారి అధ్వర్యంలో లో పాలకవీడు గ్రామ పంచాయితీ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది డాక్టర్ యం.మౌనిక జనరల్ లప్రోస్కాపిక్ సర్జన్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి అని అన్నారు సామాన్యులకి పేద మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడమే మా లక్ష్యం అని కొనియాడారు. స్త్రీలకు ప్రత్యేకం గా అన్ని రకాల ఆపరేషన్లు అతి తక్కువ ఖర్చుతో చేస్తాము అనీ అన్నారు పాలకవీడు సర్పంచ్ బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి అని కోరారు. ఈ క్యాంప్ లో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గంగ రాజు మార్కెటింగ్ మేనేజర్ ఉపేందర్ సిబ్బంది అశోక్, మౌనిక, శేఖర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు అన్యాయం చేసింది బిఆర్ఎస్ పార్టీనే

- నల్లగొండ దత్తత ఎటుపోయింది
- మంత్రి వెంకట్ రెడ్డి కి పేరొస్తదని ఎస్ఎల్ బిసి ఆపిండ్రు
- గడియారం సెంటర్లో వాస్తవాలు వివరిస్తాం

**నల్లగొండ, విశాలభారతి:** తెలంగాణ రైతులకు అన్యాయం చేసింది బిఆర్ఎస్ పార్టీ నే అని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పీటీసీ నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణం లో మున్సిపాలిటీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సాగునీరు కోసం 2008 లో 600 కోట్లతో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి తో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎస్.ఎల్.బి. సి సొరంగ మార్గం ప్రారంభించి 90 శాతం పనులు పూర్తి చేయిస్తే ఎక్కడ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి పేరు వస్తదో అని దాన్ని నిలిపివేశారన్నారు. గత బిఆర్ ఎస్ ముఖ్యమంత్రి కెసిఆర్ నల్లగొండ ని దత్తత తీసుకుంటా అని చెప్పి ఒక్క హైదరాబాద్ రోడ్డు మాత్రమే వేసి చేతులు దులుపుకున్నారని ఎద్దేవా చేశారు.మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ ని ఇస్తే అప్పుల కుప్ప చేసారని, 2 లక్షలతో కాదు నువ్వు 5 లక్షలతో బిఆర్ ఎస్ సభ పెట్టిన మీ మయమాటలని ప్రజలు నమ్మరని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ కి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ సభ కంటే ముందు నల్లగొండ గడియారం సెంటర్ లో 10 గంటలకి మీటింగ్ పెట్టి జరిగిన వాస్తవాలను, గత ప్రభుత్వం చేసిన కుట్రలను ప్రజలకి వివరిస్తామన్నారు. అనంతరం మున్సిపాలిటీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ ఎస్ పార్టీ మాజి ముఖ్యమంత్రి సభ ఎందుకు పెడుతున్నారో వారికే అర్ధం కావట్లేదని కృష్ణా నది పై ఉన్న శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టు లను బిఆర్ ఎస్ సర్కారు కె ఆర్ ఎం బి కి అప్పగించి ఆంధ్ర సర్కారుకు నీళ్లు వదిలి తెలంగాణ రైతాంగానికి తీవ్రం నష్టం చేకూర్చిన విషయం యావత్ తెలంగాణ ప్రజలకి తెలుసన్నారు.ఏది పట్టించుకోకుండా నల్గొండ ని నాశనం చేసి మళ్ళీ మాయమాటలు చెప్పడానికి మాజీ సిఎం కెసిఆర్ వస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జుకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, జులకంటి ధనలక్ష్మి శ్రీనివాస్, మాజి కౌన్సిలర్ ఇంతియాజ్, యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం అధ్యక్షులు షేక్ జహంగీర్ బాబా తదితరులు పాల్గొన్నారు.



## అనంతగిరి ఎస్సైకి వీడ్కోలు

**కోదాడ, విశాలభారతి:** బదిలీపై వెళుతున్న అనంతగిరి ఎస్ఐ అనిల్ రెడ్డికి కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు సోమవారం వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ నిస్వార్థంగా పనిచేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా శాంతి భద్రతల పరిరక్షణలోనూ తనదైన శైలిలో పాత్ర పోషించి కాపాడారని అన్నారు. అనంతరం అనంతగిరి నుండి బదిలీపై కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ కి వెళుతున్న ఎస్ఐ అనిల్ రెడ్డికి శాలువాలు, ఫ్లవర్ బొకేలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, బుర్ర నరసింహారెడ్డి, బానోతు బాబు నాయక్, ఈదుల కృష్ణయ్య, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యలపై విచారణ జరపాలి

**ప్రియదర్శిని మేడి**



**నకిరేకల్, విశాలభారతి:** గురుకుల హాస్టల్ లలో జరుగుతున్న వరుస ఆత్మహత్యలపై విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రియదర్శిని మేడి కోరారు. సూర్యాపేట రూరల్ మండలం ఇమాంపేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని దగ్గుపాటి వైష్ణవి హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు కళాశాల ప్రాంగణంలో జరిగిన ఫేర్ వెల్ పార్టీలో ఉత్సాహంగా పాల్గొన్న వైష్ణవి రూమ్ కి వెళ్ళి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. వైష్ణవి ఆరోగ్యం బాగాలేదని ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని కాలేజ్ సిబ్బంది సమాచారం ఇచ్చి వారు వచ్చేలోపు కళాశాల సిబ్బంది వెళ్లిపోయారని, తమ కూతురు మరణం పై అనుమానాలు ఉన్నాయని, తమ కూతురుని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని వైష్ణవి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారని ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

## విద్యుత్ తీగలను అమరిస్తే కఠిన చర్యలు

**ఇన్స్పెక్టర్ రమాకాంత్**



**మణుగూరు, విశాలభారతి :** మండలంలో అడవి జంతువులను వేటాడటానికి ఎవరైనా వ్యక్తులు విద్యుత్తు తీగలను అమర్చినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మణుగూరు ఇన్స్పెక్టర్ రమాకాంత్ సోమ వారం ఒక ప్రకటనను విడుదల చేశారు.అడవి జంతువులను వేటాడే వేటగాళ్లు కరెంట్ తీగలను ఏర్పాటు చేయడం వలన పంట పొలాలకు పనులకు వెళ్లే రైతులు, జంతువులు షాక్ నకు గురయ్యి ప్రాణాలను కోల్పోవడం జరుగుతుంది. జిల్లాలో గతంలో కూడా ఇలాంటి ఘటనలు సంభవించి అమాయకులు ప్రాణాలను కోల్పోవడం జరిగిందని తెలియజేసారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ జంతువులను వేటాడటం కోసం కరెంటు తీగలను ఏర్పాటు చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాలో కూంబింగ్ ఆపరేషన్లో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ ఆఫీసర్ అడవిలో అక్రమంగా ఏర్పాటు చేసిన కరెంట్ తీగలకు తగిలి ప్రాణాలను కోల్పోవడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఎవరైనా వ్యక్తులు ఈ విధంగా అక్రమంగా కరెంటు తీగలను ఏర్పాటు చేసినట్లు తెలిస్తే వెంటనే పోలీస్ వారికి ఈ క్రింది నెంబర్ కు 87126 82089 సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



## బాధితులకు సత్వర న్యాయం చేయాలి

**పోలీస్ గ్రీవేన్స్ లో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ**

**నల్లగొండ, విశాలభారతి:** బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు పనిచేయాలని జిల్లా యస్.పి చందన దీప్తి ఐపిఎస్ అన్నారు.

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ భూసమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన పనులు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు.



## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**జఫర్ గడ్, విశాల భారతి :** పద్మశాలి కులస్తుల ఇష్ట దైవమైన శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు సోమవారం జఫర్ గడ్ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి.స్థానిక పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా పద్మశాలీ భవన్ లో శ్రీ భక్త మార్కండేయ చిత్ర పటానికి సంఘం ప్రతినిధులు, పద్మశాలి కులస్తులు పూలమాలలు వేసి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు. అదేవిదంగా పిల్లా పాపలతో మము సల్లంగా చూడాలని, ప్రజలంతా సుభిక్షంగా జీవించేలా కరుణించాలని వేడుకున్నారు. భక్త భజన మండలి ఆధ్వర్యంలో శివుడు, మార్కండేయుని కీర్తిస్తూ భజన కీర్తనలు ఆలపించారు. అనంతరం నీరుపేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మామిడాల సోమనారాయణ, టౌన్ అధ్యక్షుడు బైరి వెంకటేశ్వర్లు,పద్మశాలి, అనుబంధ సంఘాల జిల్లా మండల ప్రతినిధులు కన్న సోమశేఖర్, ఈరబత్తిని తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి ఎస్ఐ గా ఈటె సైదులు



**గరిడేపల్లి, విశాలభారతి:** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల ఎస్ఐ గా ఈటె సైదులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ పసిరెడ్డి వెంకట్ రెడ్డి నాగారం పోలీస్ స్టేషన్ కి బదిలీ కావడంతో ఆయన స్థానంలో సూర్యాపేట సిసిఎస్ నుంచి ఈటె సైదులు గరిడేపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో అందరి సహాయ సహకారలతో శాంతి భద్రతల పరి రక్షణ కు కృషి చేస్తానన్నారు. కాగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఐ ఈటె సైదులు కి స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు.



## నిజాయితీగా పనిచేసే ఉద్యోగికి నిత్యాదరణ

**కోదాడ, విశాలభారతి:** నిజాయితీగా పనిచేసే ఉద్యోగికి ఎక్కడైనా నిత్యాదరణ ఉంటుందని టియుడబ్ల్యూజె ఐజేయు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, అనంతగిరి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తుమ్మలూరి సత్యనారాయణ అన్నారు. సోమవారం అనంతగిరి పోలీస్ స్టేషన్ నుండి కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళుతున్న ఎస్సై ఎం అనిల్ రెడ్డికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ నీతి నిజాయితీలతో పనిచేసే ఏ ఉద్యోగినైనా ప్రజలు తప్పక ఆదరిస్తారని అన్నారు. ఎస్సైగా విధులు నిర్వహిస్తూ తను పనిచేస్తున్న చోట శాంతి భద్రతలకు ప్రాముఖ్యతను ఇవ్వడం చెప్పుకోదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గోళ్ళ నరేష్, జర్నలిస్టులు తునగర సైదులు, బానోతు వీరన్న నాయక్, గోళ్ళ ఉపేందర్, గోపతి వినోద్ తదితరులున్నారు.

విశాలభారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్




# సమస్యలపై దృష్టి సారించిన ఎంపిఓ

**పినపాక, విశాలభారతి** : మండలంలో ఉన్న వలస ఆదివాసి గ్రామంలో ఉన్న సమస్యలపై పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు ప్రత్యేక దృష్టి పెట్టారు. సోమవారం పినపాక మండలం జానంపేట గ్రామ పంచాయతీ సుందరయ్య నగర్ వలస ఆదివాసి గ్రామంలో ఆయన స్థానిక సెక్రటరీ తో కలిసి సమస్యలు పరిష్కరించారు. అక్కడ తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో వెంటనే అక్కడ గల బోరుకు మరమ్మత్తులు చేయించాలని ఆదేశించడమే కాక, స్వయంగా దగ్గర ఉండి కొత్త మోటర్ తెప్పించి నీరు అందించే ప్రయత్నం చేశారు. మీరు కొంచెం బురదగా రావడంతో చేరుకునే వరకు బురద నీటిని బయటికి పంపి స్వచ్ఛమైన నీటిని మాత్రమే ఇంటింటికి పంపే ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం ఆ గ్రామంలో గల సమస్యలను అడిగి ఆయన స్వయంగా తెలుసుకున్నారు. అక్కడ గల అంగన్వాడీ భవనాన్ని పరిశీలించారు. దుగినేపల్లి గ్రామంలో డ్రైనేజీ సమస్య తో గత ఐదు సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బంది పడడంతో ఆదివారం సమస్య తెలుసుకున్న ఆయన సోమవారం స్వయంగా వెళ్లి జెసిబి సహాయంతో బురదనీరు లేకుండా డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. పక్కనే గల లో లెవెల్ కల్వర్టుకు సైతం పాక్షికంగా రిపేరు పనులు చేపట్టారు. అనంతరం అక్కడ గల సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే నేరుగా తనకు గాని సెక్రటరీలకు గాని తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంల సెక్రటరీలు నాగిని, అనూష, కృష్ణమూర్తి, అశోక్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఆలయంలో ఎస్పీ రోహిత్ రాజ్ పూజలు

**పాలకుర్తి, విశాల భారతి**: శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో సోమవారం భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ బిరుదురాజు రోహిత్ రాజ్ కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీ ప్రసన్న, సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సైలు తాళ్ల శ్రీకాంత్, బండి శ్రవణ్ కుమార్, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# టీడబ్ల్యూజేఏ క్యాలెండర్ ఆవిష్కరణ

**మరిపెడ, విశాలభారతి:** ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోషియేషన్ మహబూబాబాద్ జిల్లా నూతన సంవత్సర క్యాంలెండర్ ను సోమవారం మరిపెడ మండల ఎస్ హెచ్ వో షేక్ తాహేర్ బాబా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే జర్నలిస్టులు అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తెలంగాణాలో ట్రైబల్ జర్నలిస్టుల సమస్యల సాధన వారి గుర్తింపునకు ఏర్పాటు చేసిన యూనియన్ ఈ యూనియన్ అని గిరిజన, బంజార, అటవీ ప్రాంత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటంలో ట్రైబల్ జర్నలిస్టుల పాత్ర కీలకమైందన్నారు. అలాంటి జర్నలిస్టులను ప్రభుత్వం అన్ని విధాల సహాయసాకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలలో రాష్ట్ర నాయకుడు బోడ శ్రీను నాయక్ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ తిరుపతి నాయక్ కార్యవర్గసభ్యులు శ్రీకుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# యాదవులు సంఘటితంగా ఐక్యంగా ముందుకెళితే ఏదైనా సాధించవచ్చు

- అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల రాజేందర్ యాదవ్

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని యాదవ సంఘంలో చౌటుప్పల్ డివిజన్ అఖిల భారత యాదవ మహాసభ సమావేశం చౌటుప్పల్ మండల అధ్యక్షుడు చినుకని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క యాదవ సోదరుడు యాదవుల అభ్యున్నతి, అభివృద్ధి, సంక్షేమం కొరకు నిరంతరం పాటు పడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు అందేలా ఆర్థిక రాజకీయ సామాజికంగా, యాదవ జాతి బలోపేతం అయ్యేవిధంగా ప్రతి యాదవ సోదరుడు కృషి చేయాలన్నారు. దేశంలోని యాదవుల సమస్యలు పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓబీసీ రిజర్వేషన్ల అమలులో అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. బీసీలకు జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యాదాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, గౌరవ అధ్యక్షులు ముక్కాముల దుర్గయ్య యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకల శ్రీనివాస్ యాదవ్, చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు గుండెబోయిన వెంకటేష్ యాదవ్, మండల గౌరవ అధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, శ్రీ మల్లికార్జున దేవస్థానం అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్, ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహ యాదవ్ తదిరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించినందుకే బిఆర్ఎస్ నుంచి బహిష్కరణ

- జగదీష్ రెడ్డి మూడు సార్లు గెలుపొందడంలో మాది కీలక పాత్ర
- 32వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి



**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లా కేంద్రంలో అభివృద్ధి మాటున జరిగిన అవినీతిని ప్రశ్నించినందుకే నన్ను పార్టీ నుంచి బహిష్కరించారని 32వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బహిష్కరించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొండపల్లి దిలీప్ రెడ్డి, కౌన్సిలర్ నిఖిలలకు మద్దతుగా 15 మంది బిఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్స్ మూకుమ్మడిగా ఆ పార్టీకి రాజినామ చేస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం పట్టణంలోని కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి విలువ లేదన్నారు. జనంలో మంచిగా ఓ వ్యక్తి ఎదిగితే జగదీష్ రెడ్డికి నచ్చదని ఎలాగైన సరే అనిచి వేస్తారని ఆరోపించారు. అవినీతిని ప్రశ్నిస్తే పార్టీ నుంచి బహిష్కరిస్తారా పదేళ్ల నుంచి పని చేసిన మాకు మీరు ఇచ్చే గౌరవం ఇదా అని ప్రశ్నించారు. కనీసం మా వార్డులో జరిగిన అభివృద్ధి పనుల్లో శిలాఫలకాలపై కౌన్సిలర్ల పేరు పెట్టేందుకు కూడా అంగీకరించలేదన్నారు. టిఆర్ఎస్ అహంకారానికి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఇక్కడ అలాంటి సమయం వస్తుందన్నారు. జగదీష్ రెడ్డి మూడుసార్ల గెలుపులో మేము కీలకపాత్ర పోషించామని మున్సిపాలిటీలో తప్ప ఆయనకి ఎక్కడ ఓట్లు పడలేదన్నరు. మేం వార్డులో ఉంటామని ప్రజల మనుషులుగా చలామణి అవుతామని ప్రజా సమస్యలపైనే అవిశ్వాసానికి వెళ్ళామన్నారు. బిఎస్పీలో చేరిన కృపాకర్ ను దగ్గరకు తీసుకున్న జగదీశ్ రెడ్డి మమ్మల్ని దూరం పెట్టి పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించడం విచారకరమన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు సవరల సత్యనారాయణకు తమను బహిష్కరించేందుకు సంతకం చేసే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు బచ్చలకూరి శ్రీనివాస్, జహీర్, ఎలిమినేటి అభినయ్, అనపర్తి రాజేష్, అనంతుల యాదగిరి, రాపర్తి శ్రీనివాస్, మామిడి గౌరయ్య, జ్యోతి కరుణాకర్, రవి నాయక్, నాయకులు గండూరి రమేష్, లింగా నాయక్, సిరివెళ్ల శబరి, కుంభం రాజేందర్, మకట్ లాల్ తదితరులు ఉన్నారు.

# శివమాల భక్తులకు అన్నదానం

**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రోడ్డులో నూతన శివాలయం నందు అన్నదాన కార్యక్రమం జూలు పద్మ శంకరయ్య గురుస్వామి వారి కుమారుడు విక్రమ్ పుట్టినరోజు సందర్భంగా శివదీక్ష స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు వారు మాట్లాడుతూ స్వాములకు అన్నదానం చేయటము మా పూర్వజన్మ సుకృతంగ భావిస్తున్నామని అన్నారు.





# ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి

- సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి
- అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో పారిశ్యుద్య పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ. వెంకట రెడ్డి తో కలసి పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పారిశ్యుద్య పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసి వేసవి లో త్రాగునీటి కొరత రాకుండా చూడాలని అలాగే హరిత హారంలో నాటిన మొక్కలకు నీటి వసతి కల్పించాలని సూచించారు. గ్రామాల్లో జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రభలకుండ వైద్యాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. ప్రజావాణిలో వివిధ భూ సమస్యలకు సంబంధించి 17 దరఖాస్తులు వచ్చాయని అలాగే ఇతర శాఖల కు సంబంధించి 26 దరఖాస్తులు మొత్తం 43 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ప్రజావాణిలో ప్రజలు అందించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ రామారావు నాయక్, డిఈవో అశోక్, డి డబ్ల్యూవో జ్యోతి పద్మ, డిటి డివో శంకర్ వివిధ శాఖల అధికారులు, దరఖాస్తు దారులు తదితరులు పాల్గొన్నారు.



# దశదిన కర్మకు చేయూత

**గరిడేపల్లి, విశాలభారతి :** మండలం పొనుగోడు గ్రామంలో నిరుపేద మంగళి కుటుంబానికి చెందిన మిడిసినమెట్ల కృష్ణయ్య గత వారం రోజుల క్రితం యాక్సిడెంట్ లో మరణించారు. ఇట్టి నిరుపేద కుటుంబానికి కేజే (కటకం జోగయ్య) ఫౌండేషన్ చేయూత వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు కటకం జోగయ్య చిన్న కుమారుడు కటకం వేణు చేతుల మీదుగా 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఇట్టి మెడిసిన్ మెట్ల కృష్ణయ్య అకాల మరణంతో వారి కుటుంబానికి సహాయ సహకారిగా ఆవుల నాగయ్య 50 కేజీల బియ్యం అందజేశారు. నక్క మట్టయ్య నూనె డబ్బాను అందించడం జరిగింది. కానుగు పెద్ద సైదులు, నూనె డబ్బా అందించడం జరిగింది.వీరితోపాటు వచ్చిన వాళ్లు కూడా వారికి సహాయం చేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కటకం వేణు, నక్క మట్టయ్య, ఏడిపాల సత్యనారాయణ రెడ్డి, కోడి మల్లయ్య, ఆవుల నాగయ్య, పోలంపల్లి సైదులు, అల్లుబెల్లి దేవి రెడ్డి, చాముకురి సుధాకర్, చామకురి అబ్బులు, మంగ ప్రభాకర్, కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పద్ధతులు పాటించాలి

**గరిడేపల్లి, విశాలభారతి:** కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో సోమవారం నాడు రైతు సద్దస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు కేవీకే ఇంఛార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీ.డి.నరేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా డా. ఉద్ధం సింగ్ గౌతం, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్), ఐసిఏఆర్‌న్యూ ఢిల్లీ వారు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు ఏర్పాటు చేసినవి మరియు వివిధ కంపెనీలు, వ్యవసాయ ప్రదర్శనను ప్రారంభించి తిలకించారు. తదుపరివారు మాట్లాడుతూ పురుగు మందుల అవశేషాలు లేని ఉత్పత్తులను సాధించడానికి మరియు సాగు ఖర్చులను తగ్గించడానికి రైతులు కృషీ చేయాలి అని అన్నారు. వ్యవసాయాన్ని ఒక వ్యాపారంగా చూడాలని రైతులకి తెలిపారు. రైతుల ఉత్పతులు స్థానిక మార్కెట్లలో విక్రయించే బదులు వారి స్వంత ఉత్పత్తులను ఎఫ్ పి ఓ ద్వారా ఎగుమతి చేయాలని అన్నారు మరియు ఆన్‌లైన్ ప్లాట్ ఫారమ్‌లతో టైఅప్ చేయడానికి కృషీ చేస్తాం అన్నారు. మిలినియర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా అవార్డ్స్ ను డి.డి.జి ముఖ్య అతిథిలు తెలంగాణ చెందిన రైతులకి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐకార్ ఆటరీ, హైదరాబాద్ నుండి సీనియర్ సైంటిస్ట్ లు డా.జె.వి.ప్రసాద్ ప్రిన్సిపల్ సైంటిస్ట్, డా.ఎ.ఆర్. రెడ్డి ప్రిన్సిపల్ సైంటిస్ట్ మరియు డా. బి. మాలతి సైర్డ్ కేవీకే సెక్రటరీ డాక్టర్. ఎం. స్నేహలత మరియు బోర్డు సభ్యులు శ్రీమతి ఘంటా లక్ష్మి రెడ్డి, డాక్టర్. కె. ప్రతాప్ రెడ్డి, బి. వెంకటేశ్వర్ రావు, జి.అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.





# డ్రైవర్ సమస్యలు పరిష్కరించాలి

- ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు డిమాండ్

**సూర్యాపేట, విశాలభారతి**: రూరల్ పరిధిలోని ఇమాంపేటలో ఉన్న హెచ్పిసిఎల్ టెర్మినల్ లో పనిచేస్తున్న ట్యాంకర్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించకుండా సమయపాలన లేకుండా వెట్టిచాకిరి చేపిస్తున్న యాజమాన్యానికి వ్యతిరేకంగా ఆయిల్ టాంకర్స్, డ్రైవర్స్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం సమ్మె మొదటి రోజు ప్రారంభమైంది. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసే పరిస్థితి యాజమాన్యం లేదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. సమయపాలన లేకుండా తంబు విధానాన్ని ప్రవేశపెట్టి డ్రైవర్ల యొక్క జీవితాలతో ఆడుకుంటున్నారని వారి యొక్క లోడింగ్ అన్ లోడింగ్ సాంకేతిక సమస్యలు వచ్చినప్పటికీ వాటిని పరిష్కరించకుండా విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లను ఎలాంటి నోటీసులు లేకుండా వారి ఇష్టానుసారంగా తొలగించడం ఇదేమిటి అని అడిగితే సాటి డ్రైవర్లను కూడా తొలగించే పరిస్థితి యాజమాన్యం వచ్చిందని అన్నారు. యాజమాన్యం ఆటవిక ఆలోచనలతో కార్మికుల యొక్క కనీస వసతులు తీర్చలేని హిందుస్థాన్ పెట్రోల్ లిమిటెడ్ యాజమాన్యం మరియు ట్రాన్స్పోర్ట్ యాజమాన్యం తక్షణమే స్పందించి వారి సమస్యలకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమ్మె సమస్యలు పరిష్కారం వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సభను విజయవంతం చేయాలి

- సూర్యాపేట మండలం ఎంపీపీ రవీందర్ రెడ్డి



**సూర్యాపేట, విశాలభారతి**: తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోరుకొని మరోసారి నీటి పైన ఉద్యమం చేయబోతున్న ఉద్యమ నాయకుడు తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈనెల 13 మంగళవారం నల్లగొండలో చేపట్టబోయే చలో నల్లగొండ బహిరంగ సభను అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూర్యాపేట మండలం ఎంపీపీ బీరబోలు రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ సమైక్య ఆంధ్రలో నీళ్లు నిధులు నియామకాలు కోసం కొట్లాడిన తెలంగాణ ప్రజలు తెలంగాణ సాధించుకున్న అనంతరం 10 సంవత్సరాలు సుభిక్షంగా ఉన్నారని ఎలాంటి కష్టాలు లేకుండా అభివృద్ధి ఫలాలు అందుకున్నారని తెలిపారు.కాగా ప్రస్తుత ప్రభుత్వం చేతకాని విధానాల వల్ల తెలంగాణకు ప్రజలకు రైతాంగానికి నీటి కష్టాలు వస్తాయని దీన్ని దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్తగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ఉద్యమాన్ని చేపట్టారని తెలిపారు.రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న ఈ ఉద్యమంలో తమ భేదం లేకుండా రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# సువెన్ సహకారం అభినందనీయం

- వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎస్పీ రాహుల్ హెగ్డే

**సూర్యాపేట, విశాలభారతి**: జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యానికి స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో సువెన్ ఫార్మా కంపెనీ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించడం అభినందనీయమని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది, ప్రజలు మినరల్ వాటర్ ప్లాంట్ ను సద్వినియోగం చేసుకొని స్వచ్ఛమైన మంచినీటితో ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఎఎస్పీ మేక నాగేశ్వరరావు, డిఎస్పీ నాగభూషణం, సువేన్ వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్ కె.వి శేషగిరి రావు, జనరల్ మేనేజర్ మెయింటెనెన్స్ పి.జే.రాయుడు, ఏజీఎం అడ్మినిస్ట్రేషన్ సిహెచ్.వెంకట రెడ్డి,పిఆర్ఓ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ ఆర్డీవో గా శేఖర్ రెడ్డి

**చౌటుప్పల్, విశాలభారతి**: పట్టణ కేంద్రంలోని రెవిన్యూ డివిజనల్ కార్యాలయం నందు సోమవారం రోజున నూతన రెవెన్యూ డివిజనల్ అధికారిగా వి శేఖర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు .





# ఫిబ్రవరి 16న #SK21 టైటిల్ టీజర్

స్టార్ హీరో శివకార్తికేయన్ కథానాయకుడిగా ఉలగనాయగన్ కమల్ హాసన్ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ (RKFI), సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ నిర్మాణంలో ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపొందుతోంది. రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శివకార్తికేయన్ కు జోడిగా సాయి పల్లవి నటిస్తోంది. తాజాగా ఈ సినిమా టైటిల్ టీజర్ కి సంబధించిన బిగ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఫిబ్రవరి 16న #SK21 టైటిల్ టీజర్ ని లాంచ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా ఒక స్టన్నింగ్ వీడియో ని షేర్ చేశారు. ఈ వీడియో శివకార్తికేయన్ జిమ్ లో ఇంటెన్స్ వర్క్ ఔట్స్ చేస్తూ కనిపించారు. అలాగే డిఫరెంట్ గన్స్ ని ఫైర్ చేస్తూ కనిపించడం క్యురియాసిటీ పెంచింది. #SK21లో శివకార్తికేయన్‌ను ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా బిగ్ స్క్రీన్ పై ప్రజంట్ చేయనున్నారు. 'గట్స్ అండ్ గోర్' దేశభక్తి కథాంశంతో ఈ చిత్రం ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది.

# సమంత నుంచి హెల్త్ పాడ్‌కాస్ట్..

టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన సమంత మయోసైటిస్ వ్యాధి బారిన పడిన తర్వాత సినిమాలు పూర్తిగా తగ్గించేసింది. ఇప్పటికే అంగీకరించిన సినిమాలు కూడా పూర్తిచేసి ప్రస్తుతం విదేశాల్లో చికిత్స తీసుకుంది. ప్రస్తుతం ఖాళీగానే ఉంటున్న సామ్ ఓ హెల్త్ పాడ్‌కాస్ట్‌ను ప్రారంభించింది. ఈ విషయాన్ని తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా వెల్లడించింది. స్నేహితులతో కలిసి ఈ పాడ్‌కాస్ట్‌ను ప్రారంభించినట్టు పేర్కొంది. మయోసైటిస్ కారణంగా తాను ఎదుర్కొన్న సమస్యల గురించి ప్రతివారం ఓ పాడ్‌కాస్ట్‌ను విడుదల చేస్తానని తెలిపింది. ఈ మధ్యకాలంలో తనకు పనేమీ లేకుండా పోయిందని, అందుకే మళ్లీ పని ప్రారంభిస్తున్నట్టు ఆ పోస్టులో పేర్కొంది. ఫ్రెండ్స్‌తో కలిసి ఫన్ చేస్తున్నానని, ఓ హెల్త్ పాడ్‌కాస్ట్‌ను అనుకోకుండా ప్రారంభించామని, పని ప్రారంభించాక చాలా నచ్చిందని చెప్పుకొచ్చింది. అందరికీ ఉపయోగపడే ఈ కార్యక్రమం వచ్చే వారం నుంచే ప్రారంభమవుతుందని చెప్పడానికి సంతోషంగా ఉందని పేర్కొంది. సమంత ప్రయత్నాన్ని అభిమానులు ప్రశంసిస్తున్నారు. తెలుగులో చివరిసారి ఖుషి సినిమాలో కనిపించిన సమంత చేతిలో ప్రస్తుతం ఒక ఇంగ్లిష్ సినిమా ఉంది. 'చెన్నై స్టోరీస్' పేరుతో రూపొందిస్తున్న ఈ సినిమా ద్వారా సమంత హాలీవుడ్‌కు పరిచయం అవుతోంది.



## బిహైండ్‌వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమర్స్ 2023' అవార్డులు గెలుచుకున్న
# నేచురల్ స్టార్ నాని, మృణాల్ ఠాకూర్, శౌర్యువ్



ప్రతిష్టాత్మకమైన బిహైండ్‌వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమర్స్ ఈవెంట్ అనేక మంది ప్రముఖ స్టార్స్ సమక్షంలో చాలా గ్రాండ్ గా జరిగింది. విమర్శకుల ప్రశంసలు, కమర్షియల్ హిట్ అందుకున్న నేచురల్ స్టార్ నాని హాయ్ నాన్న 3 అవార్డులను గెలుచుకుంది. హాయ్ నాన్నలో తన పాత్రకు ప్రశంసలు అందుకున్న నాని, ది బిహైండ్‌వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమ్ యాక్టర్ ఇన్ ఎ లీడ్ రోల్ 2023 అవార్డును అందుకున్నారు. మృణాల్ ఠాకూర్, హాయ్ నాన్నాలో తన అద్భుతమైన నటనకు గాను బిహైండ్‌వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమ్ ఉత్తమ నటి అవార్డుని అందుకుంది. తన అద్భుతమైన విజన్ 'హాయ్ నాన్న'ను డైరెక్ట్ చేసిన దర్శకుడు శౌర్యువ్ 2023 బిహైండ్‌వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమ్ ఫిల్మ్‌మేకర్ అవార్డ్ ని అందుకున్నారు. హాయ్ నాన్నా చిత్రం థియేటర్లలో విడుదలైన తర్వాత యునానిమస్ గా పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. OTT విడుదలైన తర్వాత ఈ చిత్రం అద్భుతమైన స్పందనతో టాప్ ట్రెండ్‌లో ఉంది. మనసుని హత్తుకునే కంటెంట్, ఎక్స్ ట్రార్డినరీ పెర్ఫార్మెన్స్, బ్రిలియంట్ టెక్నికాలిటీస్, హై ప్రొడక్షన్ వాల్యూస్ తో రూపొందిన ఈ చిత్రం అనేక ఇతర అవార్డులను గెలుచుకోబోతోంది. హాయ్ నాన్న చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించింది.



# 'చారి 111' అంచనాలు పెంచిన ట్రైలర్!

చారి... బ్రహ్మచారి... రుద్రనేత్ర సీక్రెట్ సర్వీస్ ఏజెంట్. సైలెంట్‌గా హ్యాండిల్ చేయాల్సిన కేసును వయలెంట్‌గా హ్యాండిల్ చేయడం అతని నైజం. అతడిని 'ఏజెంట్ 111' అని పిలుస్తారు. 'బాండ్... జేమ్స్ బాండ్' టైపులో తనను తాను 'చారి... బ్రహ్మచారి' అని పరిచయం చేసుకోవడం చారికి అలవాటు. ఒక సీరియస్ ఆపరేషన్‌ను కామెడీగా మార్చేస్తాడు అతడు. ఆ తర్వాత ఏమైందనేది సిల్వర్ స్క్రీన్ మీద చూడాలి. 'వెన్నెల' కిశోర్ హీరోగా నటించిన సినిమా 'చారి 111'. సంయుక్తా విశ్వనాథన్ హీరోయిన్. టీజీ కీర్తి కుమార్ దర్శకత్వం వహించారు. సుమంత్ హీరోగా 'మళ్ళీ మొదలైంది' వంటి ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్ తీసిన తర్వాత ఆయన దర్శకత్వం వహించిన చిత్రమిది. బర్కత్ స్టూడియోస్ పతాకంపై అదితి సోనీ నిర్మిస్తున్నారు. మురళీ శర్మ ప్రధాన పాత్రధారి. మార్చి 1న థియేటర్లలో విడుదల కానుంది. ఈ రోజు ట్రైలర్ విడుదల చేశారు. ఎటువంటి కెమికల్, బయలాజికల్ వెపన్స్ తయారు చేయకూడదని 1992లో ఇండియా పాకిస్తాన్ జాయింట్ అగ్రిమెంట్ చేసుకున్నాయని మురళీ శర్మ చెప్పే మాటలతో 'చారి 111' ట్రైలర్ ప్రారంభమైంది. రుద్రనేత్ర సీక్రెట్ సర్వీస్ ఏజెన్సీకి ఆయన హెడ్. ఆయన ఏజెన్సీలోనే చారి పని చేసేది. చారి అసిస్టెంట్ పాత్రలో తాగుబోతు రమేష్ కనిపించారు. మూడు రోజుల్లో ఏడు బ్లాస్టులు చేయాలని టెర్రరిస్టులు ప్లాన్ చేస్తారు. వాళ్లను రుద్రనేత్ర సీక్రెట్ సర్వీస్ ఏజెన్సీ ఎలా అడ్డుకుంది? చారి ఏం చేశాడు? మ్యాడ్ సైకో సైంటిస్ట్ ఏం చేశాడు? ఈ జన్మలో నువ్వు ఏజెంట్ కాలేవని చారిని మురళీ శర్మ ఎందుకు తిట్టారు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.



# మార్చి 1న ప్రపంచ వ్యాప్తంగా రజాకార్ విడుదల చేయాలి

**దర్శకేంద్రుడు కే రాఘవేంద్రరావు**

బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే నటీనటులుగా సమర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణ రెడ్డి నిర్మించిన చిత్రం 'రజాకార్'. ఈ చిత్రం నుంచి ఆల్రెడీ 'భారతి భారతి ఉయ్యాలో' అనే పాటను రిలీజ్ చేశారు. టీజర్‌ను కూడా విడుదల చేశారన్న సంగతి తెలిసిందే. మార్చి 1న ఈ చిత్రాన్ని దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంతో పాటు మరాఠీ, హిందీ భాషల్లోనూ సినిమాను విడుదల చేస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈక్రమంలో ఏర్పాటు చేసిన ఈవెంట్‌లో చిత్ర యూనిట్ మాట్లాడుతూ.. దర్శకేంద్రుడు కే రాఘవేంద్రరావు మాట్లాడుతూ.. 'రజాకార్ లాంటి చిత్రాన్ని నిర్మించిన గూడూరు నారాయణ రెడ్డి గారికి థాంక్స్. చరిత్ర గురించి యువతకు చెప్పాలని ఈ చిత్రాన్ని తీశారు. ఎంతో మంది త్యాగాలు చేస్తే ఈ రోజు మనం ప్రశాంతంగా ఉన్నాం. చరిత్రను ఇలా దృశ్యరూపంలో చూపిస్తే మరింతగా అర్థం అవుతుంది. ట్రైలర్ చూస్తే నాకు రోమాలు నిక్కబొడుచుకున్నాయి. మా శిష్యుడు యాటా సత్య నారాయణ నా వద్ద పదేళ్లు పని చేశాడు. చాలా అద్భుతంగా పని చేసేవాడు. సుద్దాల రక్తంతో పాటలు రాస్తారా? అని అనిపిస్తుంది. సర్దార్ వల్లభబాయ్ పటేల్ లేకపోతే మనం ఈ రోజు ఇలా ఉండేవాళ్లం కాదు. రాధా మనోహర్ దాస్ లాంటి వాళ్లు ఉండబట్టే ఇంకా భారతీయత ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రాన్ని విడుదల చేయాలి. సినిమా టీంకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు. నిర్మాత గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. 'మా సినిమా ఈవెంట్ కోసం వచ్చిన రాఘవేంద్రరావు గారు, రాధా మనోహర్ దాస్ గార్లకు థాంక్స్. మన హైద్రాబాద్ చరిత్ర గురించి, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యత గురించి చాలా మందికి తెలియదు. మళ్లీ రజాకార్లు పుట్టొద్దు. అందుకే ఈ చరిత్రను చిత్రంగా తీశాం. మన దేశంలో అన్ని మతాలు కలిసే ఉంటాయి. ఆనాడు జరిగిన దారుణాలను ఇప్పుడు భరించలేరు.. దెబ్బలు, తుపాకులు, కొరడా దెబ్బలు నాటి దురాగతాలు ఇప్పటి తరం భరించలేదు.. చూడలేదు.. ఈ సినిమా కోసం ఎంతో ఖర్చు అయింది. మూడు రెట్లు బడ్జెట్ పెరిగినా.. నా ఆస్తులు అమ్మినా కూడా మన చరిత్రను అందరికీ చూపించాలని తీశాం. మా సినిమాను జనాల వద్దకు మీడియానే తీసుకెళ్లాలి. దేశం కోసం, దేశంలోని పౌరుల కోసమే తప్పా.. మరేతర ఉద్దేశంతో సినిమాను తీయలేదు. ఎంతో కష్టపడ్డ మా సినిమా టీంకు థాంక్స్' అని అన్నారు.

# 'గ్రాండ్ గాల కార్నివాల్' గ్రాండ్ సక్సెస్



హైదరాబాద్ నగరంలో 'గ్రాండ్ గాల కార్నివాల్' ఈవెంట్ ఎంతో అట్టహాసంగా జరిగింది. మాదాపూర్ లోని ఎన్ కన్వెన్షన్ హాల్ (N Conventions) వేదికగా జరిగిన ఈ వేడుకలో యువత ఉత్సాహం ఉరకలెత్తింది. ఫ్యామిలీలు కూడా ఈ వేడుకలో పెద్ద ఎత్తున పాల్గొని ఈ సంబరానికి అదనపు ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. ఈవెంట్ లో Kayvee and Elyzium Band మ్యూజిక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నాన్ స్టాప్ పాటలతో చిన్న, పెద్ద,యువత ఈవెంట్ కు హాజరైన ప్రతీ ఒక్కరు తమను తాము మరిచి ఒక ట్రాన్స్ లో డాన్స్ ఆడేలా ఆలపించారు. వింటేజ్ సాంగ్స్ తో మొదలు పెట్టి రొమాంటిక్ సాంగ్స్ కలిపి పాప్ సాంగ్స్ వరకు వచ్చిన ఆడియెన్స్ చిందులేసేలా యమ జోరుతో పాడి గ్రాండ్ గాల కర్నివాల్ విజయోత్సవంలో తమ వంతు పాత్ర వహించారు. ఈవెంట్ నిర్వహణ అత్యంత శ్రద్ధతో జరిపారు. ఏ ఒక్కరికి అసౌకర్యం కలగకుండా నిర్వహించారు. ఇక నగరం మొత్తం ఇక్కడే ఉందా అనేంత జనం. జంటలుగా యువత, స్నేహితులతో, కుటుంబాలతో ఈవెంట్ మొత్తం సందడిగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దేశ నలుమూలల నుంచి అనేక రకాల రుచులతో ఫుడ్, ఫ్యాషన్, అనేక ప్రాంతాలనుంచి ఆకర్షణీయమైన జ్యువెలరీ స్టాల్స్ తో పాటు పిల్లలు ఆహ్లాదకరంగా గడపడానికి కిడ్స్ ప్లే ఏరియా, కిడ్స్ వర్క్ షాప్ ఏర్పాటు చేసారు. ఎంతో గ్రాండ్ గా జరిగిన ఈ కార్యక్రమంలో లైవ్ బ్యాండ్, డీజే తో పాటు అనేక ఎంటర్ టైన్మెంట్ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



## 'సైరన్' తెలుగులో విడుదల చేయనున్న
# 'గంగ ఎంటర్టైన్మెంట్స్'

'తని ఒరువన్' 'కొమాలి' 'పొన్నియిన్ సెల్వన్' లాంటి చిత్రాలతో తెలుగులో మంచి ఆదరణ పొందిన హీరో జయం రవి తాజాగా 'సైరన్' అనే మాస్ ఎంటర్టైనర్ చిత్రంతో రానున్నారు. అంథోని భాగ్యరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని తెలుగులో 'గంగ ఎంటర్టైన్మెంట్స్' పతాకంపై మహేశ్వర్ రెడ్డి మూలి ఫిబ్రవరి 23న విడుదల చేయనున్నారు. కీర్తి సురేష్, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్లుగా కనిపించనున్నఈ చిత్ర తెలుగు టీజర్ ఇటీవల విడుదలై మంచి స్పందన లభించింది. చిత్ర నిర్మాత సుజాత విజయకుమార్ మాట్లాడుతూ " 'సైరన్' చిత్రాన్ని భారీ బడ్జెట్ తో ఫ్యామిలీ మరియు కమర్షియల్ ఎలిమెంట్స్ కుదిరేలా తెరకెక్కించాం. జయం రవి గారు మునుపెన్నడూ కనిపించని లుక్ మరియు పాత్రలో కనిపించనున్నారు. కీర్తి, అనుపమ మొదటి సారి ఆయనతో కలిసి నటించారు. ఫిబ్రవరి 23న తెలుగు ప్రేక్షకులు థియేటర్లలో ఈ చిత్రాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నాం" అన్నారు. దర్శకుడు అంథోని భాగ్యరాజ్ మాట్లాడుతూ " ఈ చిత్రం నాకొక కలలా జరిగిపోయింది. ఒక కొత్త దర్శకుడి మొదటి చిత్రం, అదీ పెద్ద హీరో తో అయినప్పుడు, కచ్చితంగా హిట్ అవ్వాలనుకుంటారు. ఆ బాధ్యత జయం రవి గారు తీసుకున్నారు. జివి గారి మెలోడీస్ అంటే నాకు చాలా ఇష్టం. ఈ చిత్రానికి ఆయన దాదాపు 20 ట్యూన్లు ఇచ్చి ఎప్పటికప్పుడు నాలో స్ఫూర్తి నింపుతూనే ఉన్నారు. చిత్రం అద్భుతంగా వచ్చింది. తెలుగు ప్రేక్షకులకి నచ్చుతుందని ఆశిస్తున్నాం" అన్నారు.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.